18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు తిరుపతి
శుక్రవారం | 27 డిసెంబర్ 2024 | పేజీలు 10

# హైందవ శంఖారావం విజయవంతం చేద్దాం

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** దేవాలయాలు హైందవ క్షేత్రాల పరిరక్షణకు నిర్వహిస్తున్న హైందవ శంఖారవం సభను విజయవంతం చేయాలని విశ్వ హిందూ పరిషత్(విహెచ్‌పి) ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. గురువారం ఉదయం నిర్వహించిన ర్యాలీలో జనవరి 5న విజయవాడలో నిర్వహించనున్నసభకు పెద్ద ఎత్తున పాల్గొనాలని



పిలుపునిచ్చారు. దేవాలయాల భూముల పరిరక్షణ, హిందూయేతరులను పనుల నుంచి తొలగించడం, ఇతరత్రా నిబంధనలు పాటించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి అధ్యక్షులు మురళీరెడ్డి, వెంకట రమణయ్య, రామయ్య, సత్యానంద స్వామి, సనత్‌కుమార్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షులు బాలయ్యనాయుడు, ప్రకాశ్‌నాయుడు, దయాకర్, ప్రవీణ్, గిద్దలూరు మనోజ్‌కుమార్, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ఎవరు న్యూస్ రాసింది

**జర్నలిస్ట్ అయితే నాకేంటి**

**మీ అంతు చూస్తా ఏమనుకుంటున్నా వంటూ సూర్యప్రతినిధిపై పాకాల వార్డు మెంబరు రావిళ్ళ మోహన్ నాయుడు ఫోన్లో బెదిరింపులు**

**ఎస్పీకి ఫిర్యాదు చేసిన జర్నలిస్ట్ సంఘాలు**

అధికారుల పర్యవేక్షణ కరువు

పాకాల గ్రామపంచాయతీలో నిధులు పక్కాదారి




**తిరుపతి, మేజర్‌న్యూస్:**

తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజక వర్గం పాకాల మండలంలో గత రెండు సంవత్సరాలలో పాకాల మండలం మేజర్ పంచాయతీలో జరిగిన నిధుల అవకతవకలపై ఈనెల 23న అధికారుల పర్యవేక్షణ కరువు, పాకాల గ్రామపంచాయతీలో నిధులు పక్కదారి అను కథనం సూర్యపత్రికలో ప్రచురించడం జరిగినది. పబ్లిసిటీ అయిన వార్తను సూర్య ప్రతినిధి పాకాల మండలం వాట్సప్ గ్రూప్‌లో ఫార్వర్డ్ చేసినందుకు పాకాల టౌన్‌కు చెందిన వార్డు మెంబర్ రావిళ్ళ మోహన్‌నాయుడు సూర్య ప్రతినిధికి ఫోన్ చేసి ఎవరు న్యూస్ రాసింది, మీ అంతు తేలుస్తాం, నువ్వు జర్నలిస్ట్ అయితే నాకేంటి ఇక్కడ నేను లీడర్ నన్ను అడిగి కదా రాయాల్సిందంటూ ఫోన్లో బెదిరించారు. ఇవతల సూర్య ప్రతినిధి సార్ అంటూ ఫోన్లో మాట్లాడుతూ అది రాసింది నేను కాదు మా బ్యూరో, నేను పేపర్ కటింగ్ గ్రూపులో మాత్రమే పెట్టాను, ఏదైనా ఉంటే ఆఫీస్‌కి వచ్చి మాసార్‌తో మాట్లాడండి, లేదా ఖండన ఇవ్వండి, అంటూ మాట్లాడిన కూడా అవతల వ్యక్తి వినిపించుకోకుండా బెదిరింపులకు పాల్పడ్డాడు. సూర్య పత్రికలో ప్రచురించిన వార్తలో ఏమాత్రం అతనికి కానీ, ప్రభుత్వానికిగాని, పార్టీకి గాని సంబంధం లేకుండా, పంచాయతీలో జరిగిన నిధుల అవకతవకలపై రాయడం జరిగింది. ఇండియన్ డెమోక్రసీలో నాలుగు స్తంభాలైన, రాజకీయ వ్యవస్థ, న్యాయ వ్యవస్థ, పోలీసు వ్యవస్థతో పాటు మీడియా వ్యవస్థ కూడా సమాజంలో జరుగుతున్న అవినీతి ఆక్రమణలను, అటు ప్రభుత్వానికి కానీ, ఇటు సమాజానికి తెలియజేయడమనేది కూడా ఒకభాగం. కానీ ఆయనకు సంబంధం లేకపోయినా జర్నలిస్టుని బెదిరించడం చూస్తే సామాన్యుడి పరిస్థితి ఏంటని, ఈ సంఘటనపై గురువారం జర్నలిస్ట్ సంఘాలు



రావిళ్ళ మోహన్‌నాయుడు

మిగతా 2లో

# దయ్యాల బండ... దర్జాగా కబ్జా...!



**ప్రభుత్వ భూమిలో ఫామ్ హౌస్ నిర్మాణం**

**బండ చుట్టూ ప్రహరీ నిర్మాణం**

**ముదరందొడ్డి సర్పంచ్, బంధువుల చెరలో బండ..!**

**పట్టించుకోని రెవెన్యూ అధికారులు**

**ప్రభుత్వ భూమికి సర్పంచ్ ఎసురు**

**సర్పంచ్ తీరుపై పంచాయతీ ప్రజల ఆగ్రహం**

**కబ్జా కోరల నుంచి బండ పొరంబోకును రక్షించాలి**

**వి.కోట, మేజర్‌న్యూస్:** మండలంలో బండ పరంబోకు భూమిని దర్జాగా కబ్జా చేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకెళ్తే వి.కోట-పేర్నంబట్ జాతీయ రహదారి సుద్దుల కుప్పం సబ్‌స్టేషన్కు ఎదురుగా సుద్దులకుప్పం గ్రామానికి చెందిన పలువురు ఎస్సీ,బీసీ కుటుంబాలకు చెందిన దరఖాస్తు భూములు ఉన్నాయి. పక్కనే దయ్యాల బండ సుమారు 5 ఎకరాలకు పైగా ఉంది. బండ చుట్టుపక్కల ఉన్న పలువురు దళితుల నుండి భూములు ముదరం దొడ్డి గ్రామ పంచాయితీ సర్పంచ్, బంధువులు కొనుగోలు చేశారు. బండ జోలికి ఎవరు రాకూడదంటూ సరిహద్దుల్లో ఉన్న దళిత రైతులను బెదిరించారు. పక్కనే ఉన్న బండపరంబోకు భూమిపై ప్రజాప్రతినిధి కన్ను పడింది. కాజేసేందుకు పథకం వేశాడు. కొంత బండపై మట్టితో పూడ్చేశారు. సుమారు ఎకరం బండను కబ్జా చేశారు. బండ చుట్టూ ప్రహరీ నిర్మాణం చేపట్టారు. ఫామ్‌హౌస్ నిర్మాణం చేపడుతున్నారు. బండ పరంబోకు భూమిపై పట్ట పగలే పది రోజులుగా ఫామ్ హౌస్ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఇంత జరుగుతున్న రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదు. అటువైపు కన్నెత్తి చూడలేదు. కబ్జా కోరల్లో బండ పరంబోకు

మిగతా 2లో

**దయ్యాల బండపై...ప్రజా ప్రతినిధి కన్ను పడింది....కాజేసేందుకు పథకం వేశాడు...చుట్టూన్న భూములను కొన్నాడు...బండపై మట్టి తోలాడు... ప్రహరీ వేశాడు... ఫామ్ హౌస్ నిర్మిస్తున్నాడు...దర్జాగా కబ్జా చేస్తున్నారు....ప్రజలఅవసరాలకు లేకుండా చేశాడు... రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదు......ప్రభుత్వ భూములను రక్షించే నాధుడే కరువయ్యారు...అధికార పార్టీ అండదండతో బండను కబ్జా చేశాడు...నాయకుడి తీరుపై ప్రజలు మండిపడుతున్నారు.**



# క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిశితంగా నిర్వహించండి

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఎన్‌సిడి-సిడి 3.0 సర్వేను ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్ఎంలు క్షేత్రస్థాయిలో పకడ్బందీగా ఇంటింటికి వెళ్లి నిర్వహించాలని ఈ దిశగా మెడికల్‌ఆఫీసర్లు పనిచేయాలన్నారు. గురువారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మంధిరంలో జిల్లా కలెక్టర్ అద్యక్షతన వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో ఎన్‌సిడి సర్వేపై మెడికల్ ఆఫీసర్స్‌తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్‌సిడి సర్వేలో భాగంగా చేస్తున్న ఆరోగ్య పరీక్షల్లో జిల్లాలోని ప్రతి ఒక్కరినీ వారి ఇంటి వద్దకు వెళ్ళి పరీక్షలు జరిపి ఆరోగ్య సమాచారాన్ని డిజిటలైజేషన్ చేయడం దీని ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఈ సర్వేలో ప్రధానంగా రక్తపోటు, బ్లడ్ గ్లూకోస్, హిమోగ్లోబిన్‌ను పరీక్షించుట, బిఎంఐను చూడడంజరుగుతుందని దీనితోపాటు మహిళల్లో క్యాన్సర్‌కు సంబంధించి ఎటువంటి లక్షణాలున్న అటువంటి అనుమానిత కేసులను గైనకాలజిస్ట్‌తో పరీక్షించి స్క్రీనింగ్ నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రికి పంపాలన్నారు. ఈ ప్రక్రియలో ఎంఎల్ హెచ్‌పిలు, ఏఎన్ఎం లుక్యాన్సర్‌కి సంబంధించి ఉన్న ప్రశ్నావళిని పూరించడంలో సరైన అవగాహన కలిగి ఉండేలా మెడికల్ ఆఫీసర్లు కృషి చేయాలని



మిగతా 2లో

# జిల్లాలో రెవెన్యూ సదస్సులకు 730 అర్జీలు



**గ్రామాలభివృద్ధిలో రెవెన్యూ సదస్సులు కీలకపాత్ర పోషిస్తాయి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** గ్రామ, మండల స్థాయిలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 6నుండి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులకు సంబంధించి గురువారం తిరుపతి జిల్లాలో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సులో రెవెన్యూ, భూ సమస్యలను సులభతరంగా పరిష్కరించుకోవడానికి అనువైన వేదిక రెవెన్యూ సదస్సులు అని ఈ వేదికను మండల గ్రామ స్థాయిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం కొరకు జిల్లా వ్యాప్తంగా గురువారం 48 గ్రామసభలను నిర్వహించారు. గ్రామీణ ప్రాంత వాసులకు రెవెన్యూ సదస్సులు ఒక గొప్ప సువర్ణవకాశమని ఈ రెవెన్యూ సదస్సుల ద్వారా భూమి, రెవెన్యూ సమస్యలను పరిష్కరించు కోవాలన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల రెవెన్యూ, సచివాలయ, సంబందిత అధికారులుపాల్గొని విజయవంతంగా రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన వివిధ సమస్యలతో కూడిన దరఖాస్తులు అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి చిన్న చిన్న సమస్యలు ఉన్న వాటిని అక్కడికక్కడే పరిష్కరించారన్నారు. తిరుపతి జిల్లాలో మొదటి రోజు

మిగతా 2లో

## గణనాథుని సేవలో రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి సేవలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి, ఎక్సజ్ శాఖ కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా వారు కుటుంబ సమేతంగా గురువారం ఉదయం దర్శించుకున్నారు. స్వామివారి సందర్శనార్థం విచ్చేసిన వారికి ఆలయ సంప్రదాయ ప్రకారం చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్, తరువాత దేవస్థానం అతిథి గృహమునందు స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ , ముఖేష్ కుమార్ మీనా వారికి పూర్ణ కుంభాలతో రాజగోపురం వద్ద స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత వారికి ఆలయ అశ్వరచన మండపంలో వేదపండితుల చే అశ్వరచన చేసిన చేసిన తరువాత చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ చేతులు మీదగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు,చిత్రపటాలు,శేష వస్త్రాలు అందజేశారు. కార్యక్రమంలో చిత్తూరు అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశి, ఎక్సైజ్ శాఖ ఈఎస్‌లు శ్రీనివాస్, నాగమల్లేశ్వర్, డి.ఎస్.పి వాసుదేవ చౌదరి, ఆలయ ఏఈవో రవీంద్రబాబు, ఐరాల ఎమ్మార్వో, మహేష్, సూపర్డెంట్ వాసు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా శతాబ్ది ఉత్సవాలు



**గూడూరు, మేజర్‌న్యూస్:** పేదల ప్రజల సమగ్రత సంక్షేమం కోసం ప్రభుత్వాలతో పోరాటం చేసి సాధించింది వామపక్షాలేనని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్ ప్రభాకర్ అన్నారు. గురువారం గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఆ పార్టీ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. దేశ సమైక్యత, సమగ్రత కోసం సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ, దేశ స్వాతంత్ర్యం కోసం మీరట్, పెషావర్ కుట్ర కేసులను ఎదుర్కొని బ్రిటిష్ పాలకుల నుంచి దేశాన్ని విముక్తి చేయడంలో సీపీఐ అగ్ర భాగాన నిలిచిందన్నారు. ప్రభుత్వాలు ఇచ్చే హామీల అమలు కోసం, కార్మికులు, కర్షకులను దోపిడీ చేసే చట్టాలకు వ్యతిరేకంగా సీపీఐ నిరంతరం పోరాడుతుందన్నారు. గత పదేళ్ల నుంచి రాష్ట్ర పాలకులు కేంద్రంలో బీజేపీతో అంటకాగుతూ రాష్ట్రానికి అవసరమైన నిధులు రాబట్టకుండా, ప్రజావ్యతిరేక చట్టాల రూపకల్పనలో బేషరతుగా మద్దతు తెలపడాన్ని సీపీఐ తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు.

అంతకుముందు సీపీఐ కార్యాలయం, పాత బస్టాండు సెంటర్ తదితర ప్రాంతాల లో సీపీఐ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చిల్లకూరు మండల కార్యదర్శి గుండాల రమేష్, ఏఐటీయూసీ నియోజక వర్గ కార్యదర్శి కె.నారాయణ, డీహెచ్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎంబేటి చంద్రయ్య, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, బీకేఎంయూ నియోజకవర్గ కార్యదర్శి ఎన్. శ్రీనివాసమూర్తి, ఇన్సాఫ్ రాష్ట్ర ఉప కార్యదర్శి షేక్ జమాలుల్లా, ప్రజా నాట్యమండలి జిల్లా నాయకులు మస్తానయ్య, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి యశ్వంత్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు రాఘవయ్య, యాకోబు, సీపీఐ నాయకులు, సీతా భాస్కర్, ఆటో యూనియన్ నాయకులు శేషయ్య, శెట్టి, అబ్దుల్లా, ఖాసిం భాయ్ పాల్గొన్నారు.

## జమీన్ కొత్తపాలెంలో రెవెన్యూ సదస్సు



**వాకాడు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రస్తుతాత్మకంగా ప్రవేశపెట్టిన రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వాకాడు తాసిల్దారు రామయ్య కోరారు. గురువారం వాకాడు మండలం జమీన్ కొత్తపాలెం గ్రామ సచివాలయంలోని పుల్లమ్మ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తాసిల్దార్ రామయ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేద బడుగు బలహీన వర్గాలకు పొలములో ఉన్నటువంటి సమస్యల మీద రెవిన్యూ అధికారులు పరిష్కరించే విధంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు, ఈ రెవెన్యూ సదస్సు ద్వారా ఎలాంటి భూ సమస్యలు ఉన్న త్వరిత గతిన భూ సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు, జమీన్ కొత్తపాలెం పంచాయతీలోని ఉన్నటువంటి గ్రామాలలో వచ్చేటువంటి భూ సమస్యల మీద అర్జీలను వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్ యాదవ్, మండల సర్వేయర్ శకుంతల, వీఆర్వో శ్రీనివాసులు, వివిధ శాఖల సిబ్బంది, నాయకులు కందుకూరు విశ్వనాథం, అంకయ్య ప్రభాకర్ వివిధ శాఖల సిబ్బంది నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దయ్యాల బండ... దర్జాగా కబ్జా..!

(మొదటిపేజీ తరువాయి)

కొట్టుమిట్టాడుతున్న తమకేమీ తెలియనట్లు అధికారులు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.సర్పంచ్కు అధికార పార్టీ అండ ఉండడంతో అధికారులు అడ్డుకునేందుకు వెనకడుగు వేస్తున్నట్లు గ్రామంలో జోరుగా చర్చ నడుస్తోంది.ప్రభుత్వ భూములను రక్షించాల్సిన ప్రజా ప్రతినిదే బండ పరంబోకు భూమిని కబ్జా చేయడంపై ప్రజలు మండిపడుతున్నారు. తన పేరు బయటకు రాకుండా తన సంబంధికులకు చెందిన భూమిగా ప్రజాప్రతినిధి ప్రచారం చేస్తున్నట్లు సమాచారం. ప్రజా అవసరాలకు భూములు దొరకడం లేదు.స్థలం లేని పేదలకు ఇంటి పట్టాలు ఇచ్చేందుకు జానెడు జాగా లేదు.పేదలు ప్రభుత్వ భూముల్లో అడుగుపెడితే ఆగం మేఘాలపై వాలిపోయే రెవెన్యూ అధికారులు..ప్రజా ప్రతినిధి కొన్ని రోజులుగా ఆక్రమణకు పాల్పడుతున్న అడిగే వారే దిక్కు లేకపో యారని పంచాయతీ ప్రజలు వాపోతున్నారు.ప్రజాప్రతినిధి ఎకరాకు పైగా అక్రమంగా బండను స్వాధీనం చేసుకుని అక్రమ నిర్మాణాలు నిర్విఘ్నంగా సాగిస్తున్నారు.అధికార పార్టీ అండతో సర్పంచ్ ఇలాంటి



దారుణాలకు పాల్పడుతున్నారని ప్రజలు తీవ్రస్థాయిలో ఆరోపిస్తున్నారు. గ్రామపంచాయతీలో ప్రభుత్వ భూములను రక్షించాల్సిన ప్రజాప్రతినిధులే... భక్షించేలా వ్యవహరించడంపై ప్రజలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి ఆక్రమణకు పాల్పడిన దయ్యాల బండను కబ్జా కూరల నుంచి స్వాధీనం చేసుకొని.అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేసి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని పంచాయితీ ప్రజలు కోరుతున్నారు.




## ఎవరు న్యూస్ రాసింది

(మొదటిపేజీ తరువాయి)

తీవ్రంగా ఖండించాయి. ఆయనపై కేసు నమోదు చేయాలని పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.

**ఖండించిన జర్నలిస్టు సంఘాలు...** నేటి దినపత్రిక సూర్య ప్రతినిధిపై, పాకాల కు చెందిన వార్డ్ మెంబర్ రావిళ్ళ మోహన్ నాయుడు ఫోన్లో బెదిరించి మాట్లాడడం, తీవ్రంగా ఖండిస్తున్నాం.. తిరుపతి ప్రెస్ క్లబ్, సంయుక్త కార్యదర్శి విజయ్ యాదవ్.

**ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే వెంటనే కేసు నమోదు చేయాలి...** విలేకరిని బెదిరించిన అతనిపై కేసు నమోదు చేయాలని, ఎస్పీకి ఫిర్యాదు చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ కోలా లక్ష్మీపతి.

## క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిశితంగా నిర్వహించండి

(మొదటిపేజీ తరువాయి)

వారి సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు. అనుమానిత కేసులకు సంబంధించి మహిళలు భయాందోళన లేకుండా వారికి అవసరమైన వైద్య సేవలు అందించాలన్నారు. జిల్లాలో జరుగుతున్న ఇమ్యూనిజేషన్ లో భాగంగా పిల్లలకు ఓపివి, డిటిపి, హెపటైటిస్ బి,ఇతర వ్యాక్సినేషన్లకు సంబంధించి జిల్లాలో పుట్టిన పిల్లలకు, వారికి చేసిన వ్యాక్సినేషన్‌కి తేడా కలదని, మెడికల్ ఆఫీసర్లు వారి పరిధిలో ఉన్న పబ్లిక్, ప్రైవేటు హాస్పిటల్‌లో పుట్టిన పిల్లల పూర్తి వివరాలను, వాక్సినేషన్ చేసిన వారి వివరాల ను పూర్తి పారదర్శకంగా సిద్ధం చేసి వారం లోపల సమర్పించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పుట్టిన బిడ్డనుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలను సంబంధించి పూర్తి సమాచారం ను ప్రతి మెడికల్ ఆఫీసర్ వారి వద్ద అందుబాటులో ఉంచుకోవాలని వాక్సినేషన్‌కు సంబంధించిన పూర్తి సమాచారం ఉండాలన్నారు. ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ సుధారాణి, డిసిహెచ్ఎస్ డాక్టర్ ప్రభావతి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వెంకట్ ప్రసాద్ ఇతర మెడికల్ ఆఫీసర్లు, అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో రెవెన్యూ సదస్సులకు 730 అర్జీలు

(మొదటిపేజీ తరువాయి)

నుండి నేటి వరకు జిల్లావ్యాప్తంగా 12306 అర్జీలు అందాయని నేడు రెవిన్యూ సదస్సుల ద్వారా 730 అర్జీలు వచ్చాయని అందులో హౌస్ సైట్స్‌పై- 114, అసైన్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ల్యాండ్‌పై-45, క్యాస్ట్ వెరిఫికేషన్-1, రీ సర్వేపై-29, ల్యాండ్ గ్రాబింగ్‌పై-11, ఆర్ఓఆర్‌పై-345, ఇతర విషయాలకు సంబంధించి 129 వచ్చాయని తెలిపారు. ఈరోజు వచ్చిన అర్జీలలో 58 అర్జీల సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించడం జరిగిందని మిగిలిన అర్జీల సమస్యలను కాల పరిమితి లోపల సంబందిత అధికారులు పరిష్కరిస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## చిన్నగొట్టిగల్లు మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పులివర్తి నాని

**చిన్నగొట్టిగల్లు, మేజర్‌న్యూస్:** మండలం పరిధిలోని ఉపాధి హామీ పథకంలో స్థానిక నాయకులను, సంప్రదించకుండా ఉపాధి హామీ పథకంలో నిధులు డ్రా చేసినట్టు కొంత మంది ప్రజా ప్రతినిధులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా చిన్నగొట్టిగల్లు, యర్రావారిపాలెం మండలంలో ఏనుగుల ద్వారా దెబ్బతిన్న వరి, మామిడి, టెంకాయ చెట్లు, పంటలను పరిశీలించి నష్టపరిహారం అంచనా వేసి ప్రతిపాదనలు కలెక్టర్‌కు ఇవ్వాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు అధికారులు దగ్గరుండి రైతులు వద్ద వరి, మామిడి, టెంకాయ చెట్లు, ఇతర పంటలకు ఇన్సూరెన్స్ కట్టించాలని అధికారులకు తెలిపారు. భాకరాపేట, చిన్నగొట్టుగల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో వసతులు కల్పించాలని ఎమ్మెల్యేను కోరిన డాక్టర్లు. చిన్న గొట్టుగల్లు మండలంలో 3 అంగన్వాడి భవనాలను మధ్యలో నిలిచి పోవడంతో అంగన్వాడి భవనాలు అసం పూర్తిగా నిలిచిపోయాయి. మండల సమావేశంలో మండల స్థాయి అధికారులకు తెలుపుతూ





మండల పరిషత్ నిధులతో పనులు పూర్తి చేయాలని మండల అధికారులకు తెలిపిన ఎమ్మెల్యే. ఒడ్డిపల్లి స్కూల్ వద్ద కల్వర్టు సరిగా లేనందున పక్క గ్రామాల విద్యార్థులు స్కూల్‌కు రావడం లేదని ఎమ్మెల్యేకు తెలిపిన ఎంఈఓ. అనంతరం అధికారులు మాట్లాడుతూ మండలంలోని పలు సమస్యలు మా దృష్టికి ఆవచ్చిన వెంటనే పరిష్కరిస్తున్నామని ఎమ్మెల్యేకు తెలిపారు. ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ చిన్నగొట్టుగళ్ళు మండలంలోని సమస్యలు తనకు అన్నీ తెలుసని వాటిని మండల పరిషత్, జడ్పీటీసీ, పంచాయతీ నిధుల ద్వారా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను కోరారు. ముఖ్యంగా చిన్నగొట్టుగళ్ళు, యర్రావారిపాలెం మండలాలలో ఏనుగులు పంటలను ధ్వంసం చేస్తున్న సమస్యను ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లాలని అటవీ శాఖ అధికారులకు సూచించిన ఎమ్మెల్యే. చిన్నగొట్టుగళ్ళు మండలంలో అభివృద్ధికి పార్టీలకు అతీతంగా ముందుకు రావాలని మండల ప్రజాప్రతినిధులను, ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**గూడూరు, మేజర్‌న్యూస్:** మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సి.ఐ.టి.యు) అనుబంధం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ సమ్మె కాలపు ఒప్పందాలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, డిమాండ్ చేశారు. గత ఏడాది నిర్వహించిన 17రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం రాత పూర్వకంగా ఇచ్చిన హామీ లైన రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఎక్స్ గ్రేషియా, దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం, ఇంజనీరింగ్ కార్మికుల జీతాలు పెంపు, సంక్షేమ పథకాలు తదితర డిమాండ్ల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అలసత్వాన్ని నిరసిస్తూ ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి డి.కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు ప్రసాద్ బి మురళి, మణెమ్మ, బి ప్రభావతి, ఎన్ వెంకట రమణయ్య, శాంతి వర్ధన్, ఆనంద్, సి.ఐ.టి.యు నాయకులు బివి రమణయ్య, ఎస్.సురేష్, పామంజి మణి, పుట్టా శంకరయ్యలు పాల్గొన్నారు.



## భూ ఆక్రమణదారులపై చర్యలు

**డక్కిలి, మేజర్‌న్యూస్:** భూ ఆక్రమణ దారులను ఉక్కుపాదంతో అణిచివేస్తామని తహసీల్దార్ శ్రీనివాసులు హెచ్చరించారు. గురువారం మండలంలోని కెలిపల్లి గ్రామంలో నిర్వహించిన రెవిన్యూ గ్రామ సదస్సుల్లో ఆయన మాట్లాడుతూ మండలంలో ఎక్కువగా భూ ఆక్రమణలు, హద్దు రాళ్లు తొలగించారంటూ ఎక్కువగా ఫిర్యాదులు అందుతున్నాయని చెప్పారు. భూ ఆక్రమణలకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించబోమని హెచ్చరించారు. రెవిన్యూ గ్రామ సభల్లో వచ్చిన అర్జీలకు అక్కడికక్కడే రసీదులు ఇచ్చి జవాబుదారిగా నిలుస్తున్నట్లు వివరించారు. వచ్చిన ప్రతి అర్జీకి పరిష్కారం చూపుతామన్నారు. గ్రామస్తులు వివిధ సమస్యలపై అర్జీలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ రాజగోపాల్, ఆర్ఐ ప్రియాంక ఉన్నారు.



## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**గుడిపాల, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక సిఎస్ఆర్ కళాశాల 2010-2012 వ సంవత్సరంలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు గురువారం కళాశాలలో కలుసుకున్నారు. 15 సంవత్సరాల ముందు తాము చదువుకుంటున్నప్పుడు ఏర్పడ్డ తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ప్రస్తుతం ఎక్కడెక్కడో ఏఏస్థాయిలో ఉన్నప్పటికీ ఒకటిగా కలుసుకోవడం ఆనందంగా ఉన్నట్లు విద్యార్థులుతెలిపారు. అనంతరం కళాశాల అధినేత లోకేష్‌ను సన్మానించి జ్ఞాపికను అందజేశారు .కార్యక్రమంలో ప్రిన్సిపల్ రామచంద్ర పూర్వపు అధ్యాపకులు అంజిత్ ఖాన్, కల్పన, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## కొమరగుంటలో రెవెన్యూ సదస్సు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని కోమరగుంట రెవెన్యూ పరిధిలో గురువారం రెవెన్యూ సదస్సును నిర్వహించినట్లు తహసిల్దారు రమేష్ బాబు తెలిపారు. రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించిన వినతులు అందినట్లు ఆయన తెలిపారు. సమస్యలను పరిశీలించి పరిష్కరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వీఆర్వో హరి, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ రఘును అభినందించిన జిల్లా కలెక్టర్

**ఐరాల, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ద్వారా జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో ఆరోగ్య పంచాయతీగా నిలిచిన బొమ్మ సముద్రం సర్పంచ్ రఘును కలెక్టర్ సుమిత్‌కుమార్ అభినందించారు. గురువారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో బొమ్మ సముద్రం సర్పంచ్ ఆరోగ్యపంచాయతీ పురస్కారంతో డిపిఒ సుధాకర్ రావుతో కలిసి కలెక్టర్‌ను కలిశారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతిని ప్రగతి పథంలో నడిపించడంతో పాటు మరింత పకడ్బందీగా పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణచేసే విషయంలో పంచాయతీ అధికారులుపని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు డిఎల్‌పిఒ పార్వతి, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## అర్జీలు స్వీకరించిన తహసీల్దార్

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని రోశనూరు పంచాయతీలో జరిగిన రెవెన్యూ సదస్సులో తహసీల్దార్ సింగమాల ద్వారకానాద్ రెడ్డి భూ సమస్యల అర్జీలను స్వీకరించారు. వారు మాట్లాడుతూ మండలంలో ఉన్న రైతులందరు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గురువారం జరిగిన రెవిన్యూ సదస్సులో 8 అర్జీలు రావడం జరిగిందని అధికారులు వెల్లడించారు. అందిన ఫిర్యాదులను త్వరగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య, స్వర్ణముఖి ఆనికట్టు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దామెర ప్రసాద్ నాయుడు,రెవిన్యూ ఇన్స్పెక్టర్ సంతోషి బాయి, మండల సర్వేయర్ పూజిత, గ్రామ రెవిన్యూ అధికారులు వంశీ కృష్ణ, గ్రామ సచివాలయ సర్వేయర్ సూర్య నారాయణ నాయకులు మురళి నాయుడు, సత్యంరాజు తదితరులు పాల్గొన్నారు.



## వంతెనల వద్ద మళ్లింపుల్లో అవస్థలు... పట్టని గుత్తేదారు

**గూడూరు, మేజర్‌న్యూస్:** సాగరమాల రహదారి నిర్మాణంలో మండల ప్రధాన రహదారి వద్ద వంతెనల వద్ద మళ్లింపుల్లో వాహనదారులు పడుతున్న అవస్థలు వర్ణణాతీతంగా ఉన్నాయి. మండల పరిధిలోని తిక్కవరం, పాలిచర్లవారిపాళెం, అంకులపాటూరు గ్రామాల వద్ద ప్రధాన రహదారికి వంతెన నిర్మాణాలు చేస్తున్నారు. ఈ వంతెనల వద్ద వాహనాలు రాక పోకలకు అనువుగా రహదారి మళ్లింపులు ఏర్పాటు చేశారు. సాదారణ రోజుల్లో రాకపోకలకు ఇబ్బందులు లేకపోయినా గత నెల రోజులుగా కురుస్తున్న వర్షంతో వంతెనల వద్ద వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నా గుత్తేదారు "మేఘ" ప్రతినిధులుగా మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాలిచర్లవారిపాళెం వద్ద ఉన్న వంతెన మలుపు వద్ద పది రోజుల క్రితం కారు ఇరుక్కు పోయి అందులో ఆసుపత్రికి తీసుకెళుతున్న మహిళ సకాలంలో ఆసుపత్రికి చేర లేక మృత్యుఒడి చేరింది. ఇంత జరిగినా గుత్తేదారులో కనీసం మానవత్వం లేకుండా వ్యవహరిస్తున్నారు. ఆ వంతెన వద్ద తూతూ మంత్రంగా మరమ్మతులు చేసిన గుత్తేదారు మిగిలిన వంతెనల వద్ద నిర్లక్ష్యం చేస్తున్నారు. అంకులపాటూరు వద్ద ఉన్న వంతెన వద్ద గురువారం ఉదయం 104 వాహనం ఇరుక్కుని అందులోని సిబ్బంది నానా ఇబ్బందులు పడ్డారు.



రహదారి నిర్మాణం పేరుతో మండల ప్రధాన రహదారిని ఛిద్రం చేస్తున్నా ఆర్అండ్‌బి అధికారులు కనీసం పర్యవేక్షణ కూడ లేకుండా వాళ్లకు అనుకూలంగా పని చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. రహదారి నిర్మాణం పేరుతో రహదారులు తవ్వేస్తున్నారని కనీస మరమ్మతులైనా చేయించేందుకు ప్రయత్నించాలని ప్రజలు కోరుతున్నారు. ఇకనైనా రహదారి గుత్తేదారు రహదారి నిర్మాణమే కాకుండా మండల ప్రజల అవస్థలు గుర్తించి ఉపశమన చర్యలు చేపట్టాల్సి ఉంది.




## పరిశోధన ప్రెజెంటేషన్ నైపుణ్యాలు

### ఉపయోగపడే సంస్కరణలకే ప్రాధాన్యం

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** ప్రజలకు ఉపయోగపడే సంస్కరణలకే చరిత్రలో ప్రాధాన్యం ఉంటుందని శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ పరిశోధన అభివృద్ధి డైరెక్టర్ డాక్టర్ నరసింహ గొల్ల అన్నారు. రామచంద్రపురం మండలంలోని వెంకటరామపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల ప్రాంగణంలో గురువారం నుండి రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న జాతీయ వర్క్ షాప్‌ను ఘనంగా ప్రారంభించారు. పరిశోధన ప్రెజెంటేషన్ నైపుణ్యాలు అనే అంశంపై నిర్వహిస్తున్న వర్క్ షాప్ మొదటి రోజు వక్తగా హాజరైన డాక్టర్ నరసింహ గొల్ల మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు వైపు అడుగులు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గల్గొటియాస్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ రవీంద్రబాబు మాట్లాడుతూ సమాచారాన్ని శోధించడం, గుర్తించడం నిర్వహించడం సరైన పద్ధతిలో తెలియపరచలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల నుండి వచ్చిన ప్రతినిధులు, ప్రోగ్రాం కన్వీనర్ ప్రొఫెసర్ శరవణ కుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్నరాజు, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మయ్య, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ మురళీధర్, కళాశాల బోధన సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తర క్రియల్లో పాల్గొన్న తెదేపా నేతలు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని నందిమాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నల్లాడి హరినాథ్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం నాడు నందిమాల గ్రామంలో జరిగిన నల్లాడి హరినాద్ రెడ్డి ఉత్తర క్రియల్లో మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. నల్లాడి హరినాథ్ రెడ్డి చిత్రపటానికి వారు పూలమాలలు వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య, స్వర్ణముఖి ఆనికట్టు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దామెర ప్రసాద్ నాయుడు, నాయకులు మురళి నాయుడు, నందిమాల గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ శ్రీపతి రెడ్డి, మునికృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## 2024 సంవత్సరానికి జీ తెలుగు ఘనమైన వీడ్కోలు

### వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ సరిపోదా శనివారం ఈ ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** వారం వారం సరికొత్త సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు ఈ ఆదివారం మరో బ్లాక్బస్టర్ మూవీతో వచ్చేస్తోంది. నేచురల్ స్టార్ నాని, ప్రియాంక మోహన్ నటించిన సరి పోదా శనివారం సినిమాతో 2024 సంవత్స రానికి ఘనమైన వీడ్కోలు పలికేందుకు సిద్ధ మైంది. ఫ్యామిలీ అండ్ యాక్షన్ ఎంటర్టైనర్ సరిపోదా శనివారం డిసెంబర్ 29 ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు జీ తెలుగులో మాత్రమే. తల్లికి ఇచ్చిన మాటకోసం సూర్య(నాని) తన కోపాన్ని వారంలో ఆరు రోజులు అదుపులో ఉంచుకొని శనివారం మాత్రం తన కు అన్యాయం చేసిన వారిపై పగ తీర్చుకుంటాడు. సోకులపాలెంలో జరిగిన ఒక విషాద ఘటన సిఐ దయా (ఎస్.జె.సూర్య పాత్ర)ని సూర్యకి పరిచయం చేస్తుంది. దయాని ఎదుర్కొ నేందుకు సూర్యకి పోలీస్ కానిస్టేబుల్ చారులత (ప్రియాంక మోహన్) సహాయపడుతుంది. అసలు దయాపై సూర్య కోపానికి కారణమేంటి? రాజకీయ నాయకుడు కూర్మానందం (మురళీ శర్మ) ఎలా సమస్యల్లో పడతాడు? అసలు చారులత ఎవరు? అనే విష యాలు తెలుసుకోవాలంటే ఈ ఆదివారం జీ తెలుగులో ప్రసారమయ్యే సస్పెన్స్ యాక్షన్ డ్రామా సరిపోదా శనివారం సినిమా చూడా ల్సిందే. వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో డివివి దానయ్య నిర్మించిన ఈ సినిమాలో నాని, ప్రియాంక మోహన్ హీరోహీరోయిన్లుగా నటించగా ఎస్.జె.సూర్య, మురళీశర్మ, సాయి కుమార్, శుభలేఖ సుధాకర్, శివాజీరాజా, అభిరామి, అదితీబాలన్, అజయ్ ఘోష్, విష్ణు ఓయ్, హర్షవర్ధన్, అజయ్‌లు ముఖ్యపాత్రలు పోషించారు. టాలీవుడ్ బ్లాక్‌బస్టర్ మూవీ సరిపోదా శనివారం సినిమాతో జీ తెలుగుతో కలిసి ఈ ఏడాదిని మీరూ ఘనంగా ముగించేయండి.



### వికసిత్ భారత్ -2047 దిశగా
# జిల్లాలో పశుసంవర్ధక శాఖ అభివృద్ధికి కృషి చేయాలి
### - జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లాలో పశు సంరక్షణే ధ్యేయంగా పశు సంపద సమగ్ర సమాచారాన్ని తెలుసుకునేందుకు పశు గణన ప్రక్రియను చేపట్టడం జరిగిందని, కావున వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ సంబంధిత అధికారులును ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు పశుసంవర్ధక శాఖ అధికారులు, పశు వైద్యాధికారులు, ప్రాంతీయ పశు వైద్యశాలల సహాయ సంచాలకులతో జిల్లా కలెక్టర్ పశుసంవర్ధక శాఖ ద్వారా అమలవుతున్న వివిధ ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో పాల ఉత్పత్తి పెంచేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవలెనని పశువైద్యాధికారులకు సూచనలు జారీ చేయడం జరిగింది మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకము ద్వారా బహు వార్షిక పశుగ్రాసాల పెంపకం మరియు మినీ గోకులం షెడ్ నిర్మాణము తదితర పథకాలలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలన్నారు. పాడి రైతులకు పశు కిసాన్ క్రెడిట్ కార్డ్ ల మంజూరు కొరకు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజరు వారితో కలసి లక్ష్య సాధన చేయవలెనని సూచనలు ఇచ్చారు. జిల్లాలో జరుగుతున్న అఖిల భారత పశుగణణ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. జిల్లాలోని ప్రతి పాడి పశువు నుండి మెరుగైన పాల ఉత్పత్తికి అవసరమైన అన్ని చర్యలతో పాటు దిగుబడును పెంచే దిశగా సహాయ సంచాలకులకు దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవికుమార్ తిరుపతి డివిజన్ ఉపసంచాలకులు ఉమా మహేశ్వరి మరియు జిల్లా నందలి పశు సంవర్ధక శాఖ అధికారులు పశువైద్య సహాయ శస్త్ర చికిత్సకులు తదితరులు పాల్గొన్నారు.



## వంగవీటి రంగాకు ఎమ్మెల్యే ఆరణి ఘన నివాళి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** సామాజిక న్యాయం కోసం పోరాడిన నాయకుడు వంగవీటి మోహన రంగా అని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. కాపుల కోసమే కాకుండా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన వ్యక్తి రంగా అని ఆయన అన్నారు. రంగా ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన కోరారు. స్థానిక అనంతవీధి సర్కిల్ లో రాధా – రంగ మిత్రమండలి అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో వంగవీటి రంగా 36వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పాల్గొని రంగా చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ నాయకుడుగా, ఎమ్మెల్యేగా వంగవీటి రంగా పేదల పక్షాన నిలిచి తుది వరకు పోరాడిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, పూక విజయ్ కుమార్, బుల్లెట్ రమణ, ఆముదాల తులసి రాం,కోడూరి బాలసుబ్రమణ్యం, పాటకం వెంకటేష్, రాజారెడ్డి, ఆముదాల వెంకటేష్, నీలాద్రి, వినోద్ రాయల్, అంజి బాబు, మౌల , శేషాద్రి, తోట జయంతి , శిరీష , మధుబాల తదితరులు పాల్గొన్నారు.





## సామూహి మరుగుదొడ్లకు దారేది?
- బురద మయంగా మారిన శ్రీశక్తి భవన్ రోడ్డు
- కార్యాలయానికి వెళ్లేందుకు ఇబ్బందులకు గురవుతున్న ఉద్యోగస్తులు

**తడ, మేజర్ న్యూస్:** తడలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం సమీపంలో గల శ్రీశక్తి భవన్ ప్రారంభానికి నోచుకోకుండానే శిథిలావస్థకు చేరింది భవనం చుట్టూ ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలతో అడవిని తలపిస్తుంది. శ్రీ శక్తి భవన్ లో నిర్వహించే మహిళా సంఘాల మీటింగులకు వచ్చే మహిళలు కనీస వసతులు మరుగుదొడ్లు నీరు లేక ఇబ్బందులకు గురవుతున్నారు చినుకు పడితే చాలు శ్రీ శక్తి భవన్ కు వెళ్లేందుకు మహిళలు అధికారుల ఇక్కట్లు అన్నీ ఇన్ని కావు గ్రామస్థాయిలో మహిళలలో చైతన్యం కల్పించి మహిళా సంఘాలుగా ఏర్పాటు చేసి చేతివృత్తుల ద్వారా మహిళలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దేశంలోనే మొట్టమొదటిసారిగా మహిళా సంఘాలను ఏర్పాటు చేసి బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేసి మహిళలు స్వసక్తితో ఎదిగే విధంగా రూపకల్పన చేశారు మహిళలకు మహిళా సంఘాలకు ఎంతో ప్రాధాన్యతీస్తున్న ప్రభుత్వం ఇస్తుంది ఎంతటి ప్రాముఖ్యత గల శ్రీ శక్తి భవన్ మరుగుదొడ్లు కనీసం వసతులు లేక మహిళలు ఇబ్బందులకు గురవుతూ సమావేశాలకు సైతం హాజరు కావడం లేదు సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని మహిళా సంఘాల ప్రతినిధులు కోరుకుంటున్నారు.



### జిల్లాలో గుంతలు లేని రోడ్లు నిర్మాణ పనులు
# సంక్రాంతి నాటికి పూర్తి చేయాలి: కలెక్టర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** గుంతలు లేని రోడ్లే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన మిషన్ హోల్ ఫ్రీ (గుంతల రహిత ఆంధ్ర ప్రదేశ్) కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి పెట్టిందని, ఆ దిశగా జిల్లావ్యాప్తంగా గుంతలు లేని రోడ్ల పనులను సంక్రాంతి నాటికి పూర్తిచేసేలా చూడాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ నందు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా ఆర్ అండ్ బి అధికారులు, నేషనల్ హైవే పి డి లు, మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీర్ లతో మిషన్ హోల్ ఫ్రీ పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా గుంతలు లేని రోడ్ల పనులను పూర్తిచేసి పురోగతిలోకి తీసుకురావాలని తెలిపారు. ప్రణాళిక బద్ధంగా రోడ్ల మరమ్మతుల విషయంలో ఎలాంటి అలసత్వం లేకుండా వెంటనే పూర్తి కావాలని తెలిపారు. రహదారుల మరమ్మతులు, అభివృద్ధి పనులకు సంబంధించిన మెటీరియల్ నాణ్యతతో పాటు రహదారులు ఎక్కువ కాలం మన్నేలా నాణ్యత పనులను చేపట్టేలా ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

# జూట్ బ్యాగ్స్ అల్లికపై శిక్షణను ప్రారంభించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి మండలం పరిధిలోని మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో నారావారిపల్లిలో ఏర్పాటు చేసిన జూట్ బ్యాగ్స్ శిక్షణ కేంద్రంను స్థానిక ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు.రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు ఎమ్మెల్యే. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనతో స్వయం ఉపాధి కేంద్రం ఏర్పాటుకు నారావారి పల్లిని పైలెట్ ప్రాజెక్టుగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో జిల్లా కలెక్టర్ ఎంపిక చేశారని చెప్పారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,నారా లోకేష్ బాబు ఆదేశాల మేరకు రంగంపేట నుండి భీమవరం వరకు ఉన్న గ్రామాలలోని మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో మొదట సారిగా నారావారిపల్లి గ్రామాన్ని ఎంపిక చేసినట్లు వివరించారు. ఈ శిక్షణ కేంద్రంలో మహిళలు తయారు చేసే జూట్ బ్యాగులను ప్రభుత్వమే కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని మహిళలకు హామీ ఇచ్చారు.మహిళలు తయారు చేసిన బ్యాగ్స్ కు ప్రభుత్వమే గిట్టుబాటు ధర కల్పిస్తుంది అని ఎమ్మెల్యే తెలిపారు.గత 5 సంవత్సరాలుగా పాలకులు మహిళలకు,యువతకు ఎటువంటి ఉపాధి అవకాశాలు కల్పించలేదని,దాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పనకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నరు.ఈ కార్యక్రమంలో స్వయం ఉపాధి మహిళలు, అధికారులు, యూనియన్ బ్యాంక్ సిబ్బంది,కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





## బంగారం చోరీ కేసులో వ్యక్తి అరెస్ట్
### ఇంటిలో మత్తుమందు ఇచ్చి నగలు చోరీ

**గుడిపాల, మేజర్ న్యూస్:** మత్తుమందు ఇచ్చి బంగారు నగల చోరీ చేసిన కేసులో నిందితున్ని అరెస్టు చేసినట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఈ నెల 17 వ తేదీన రాత్రి పాపసముద్రం గ్రామంలో ఉన్న మనీ సుబ్రహ్మణ్యం రెడ్డి అను అతని ఇంటికి ఒక గుర్తు తెలియని వ్యక్తి వచ్చి సుబ్రహ్మణ్యం రెడ్డికి, అతని భార్య అనసూయకి మత్తు మందు ఇచ్చి, కాళ్ళు చేతులు తాడుతో కట్టేసి అతని వద్ద చేతికి ఉన్న బంగారు ఉంగరం, అతని భార్య వద్దనున్న 4 బంగారు గాజులు, నల్లపూసల దండ, రెండు పొరల చైన్ మొత్తం 114 గ్రాముల బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లాడు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేయడం జరిగింది. కేసు దర్యాప్తు లో భాగంగా గురువారం అతనిని పట్టుకొని విచారించగా ఇతని పేరు శ్రీనివాసులు రెడ్డి, ఇతనిది విడవలూరు, నెల్లూరు జిల్లా అని, ఇతను చేపలు, రొయ్యల వ్యాపారం చేస్తుంటాడని, గత రెండు సంవత్సరాలుగా వ్యాపారంలో నష్టం రావడం వలన ఎలాగైనా డబ్బులు సులభంగా సంపాదించాలని అనుకుంటుండగా ఈ ఏడాది జూలై నెలలో తిరుపతి నుండి తిరువణ్ణామలైకి బస్సులో పోతున్నప్పుడు అదే బస్సులో బాధితుడు సుబ్రమణ్య రెడ్డి కూడా వెళుతూ మాటామాటా కలిపి పరిచయం చేసుకొని తన పేరు కిషోర్, మాది ఒంగోల్ అని తప్పుడు చిరునామా చెప్పి పరిచయం చేసుకొని, కొన్ని రోజులు ఫోన్లో మాట్లాడుకొని గత నెల బాధితుడు ఊరు పాపసముద్రంకి వచ్చి వారి నివాసం అన్ని చూసి, రెక్కి చేసుకొని మళ్ళీ ఈ నెల 17 వ తేదీన వచ్చి వారితో పాటు వారి ఇంటిలోనే ఉండి, భోజనం చేసిన తరువాత వారి వృద్ధాప్యాన్ని ఆసరాగా చేసుకొని వారికి మతుమందు ఇచ్చి వారివద్ద నున్న బంగారు నగలు దొంగలించినాడని తను చేసిన నేరాన్ని ఒప్పుకోవడంతో అతనిని అరెస్ట్ చేసి అతని వద్దనున్న 114 బంగారు ఆభరణాలను సీజ్ చేసి రిమాండ్‌కి పంపడం జరిగింది. అపరిచిత వ్యక్తులతో పరిచయాలు పెంచుకోవద్దని మండల ప్రజలకు సూచించారు. అలాగే అపరిచిత వ్యక్తులు ఎవరైనా గ్రామాలలో తిరుగుతూ ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఎస్సై తెలిపారు.



సూర్య
www.suryaa.com
05

## మహాకుంభమేళకు టిటిడి తరుపున నమూనా ఆలయం పనులు పూర్తి చేయండి : టీటీడీ జేఈఓ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్ (అలహాబాద్)లో జరుగనున్న మహాకుంభ మేళాకు టీటీడీ తరపున నమూనా ఆలయ నిర్మాణం పనులను సకాలంలో పూర్తి చేయాలని టీటీడీ తిరుపతి జేఈఓ ఎం. గౌతమి అధికారులను కోరారు. టీటీడీ పరిపాలనా భవనంలోని మీటింగ్ హాలులో గురువారం అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జేఈఓ మాట్లాడుతూ ప్రయాగ్ రాజ్ (అలహాబాద్ )లో జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26వతేదీ వరకు మహాకుంభ మేళలో జరుగనున్న నేపథ్యంలో టీటీడీ పాలకమండలి నిర్ణయం మేరకు ఈఓ శ్యామలరావు ఆదేశాలతో తిరుమల స్వామివారి ఆలయంలో జరుగుతున్న కైంకర్యాలకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. 12 సంవత్సరాలకోసారి పుష్కారాలు జరుగనున్న నేపథ్యంలో ఈ ఏడాది



మహా కుంభమేళ ప్రయాగ్ రాజ్‌లో జరుగుతోందన్నారు. అలాంటి పవిత్ర పుణ్య స్థలంలో స్వామి వారి నమునా ఆలయం ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో మరింత ఆధ్యాత్మికతను పెంచేందుకు టీటీడీ పటిష్ట ఏర్పాట్లు చేస్తోందన్నారు. ప్రయాగ్ రాజ్‌కు విచ్చేసే అశేష భక్తులకు స్వామివారిని దర్శించుకునే అవకాశం టిటిడి కల్పిస్తోందన్నారు. జనవరి 12 వ తేది స్వామివారికి సంప్రోక్షణ చేసి, అచల ప్రతిష్ట తదితర కార్యక్రమాలు జరుగుతాయన్నారు. భక్తులకు పవిత్రతతో 13వ తేది నుంచి సుప్రభాత సేవ నుంచి ఏకాంత సేవ వరకు అన్ని సేవలు జరుగనున్నాయన్నారు. మహాకుంభమేళ అంటేనే కొన్ని సంవత్సరాపాటు తపస్సు చేస్తున్న మునులు, సాధువులు పవిత్ర గంగాజలంలో స్నానం ఆచరించి పుణ్యం పొందేందుకు వస్తారని, అలాంటి పవిత్ర స్థలంలో స్వామి వారి ఆలయాన్నిఏర్పాటు చేసుకుని స్వామివారి సేవలను భక్తులకు అందించేలా టిటిడి ఏర్పాట్లు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో డిపిపి సెక్రటరీ రఘునాథ్, డిపిపి ప్రోగ్రాం ఆఫిసర్ రాజగోపాల్. డిప్యూటీ ఈవోలు ఆర్. సెల్వం, శివప్రసాద్, ప్రశాంతి, గుణభూషణ్ రెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు. ఎస్.ఈ వేంకటేశ్వర్లు, జగదీశ్వర్ రెడ్డి, ఈఈ సురేంద్ర రెడ్డి, విజీవో సదాలక్ష్మీ వర్చువల్ ద్వారా ప్రయాగ్ రాజ్ నుంచి జరుగుతున్న కార్యక్రమాలను వివరించారు.

## బొమ్మ సముద్రం సర్పంచ్ రఘుకు కలెక్టర్ అభినందన

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ద్వారా జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో ఆరోగ్య పంచాయతీగా నిలిచిన బొమ్మ సముద్రం సర్పంచ్ రఘును చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ అభినందించారు. గురువారం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరంలో బొమ్మ సముద్రం సర్పంచ్ ఆరోగ్య పంచాయతీ పురస్కారంతో డిపిఓ సుధాకర్ రావుతో కలసి జిల్లా కలెక్టర్‌ను కలిశారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీని ప్రగతి పథంలో నడిపించడంతో పాటు మరింత పకడ్బందీగా పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహణ చేసే విషయంలో పంచాయతీ అధికారులుపని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు డివిల్ పిఓ పార్వతి ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటన విజయవంతం

### - టీడీపీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహ యాదవ్

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర అభివృద్ధికి నిధులు,పెట్టుబడులను .. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన ఢిల్లీ పర్యటన విజయవంతమైందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత,తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు గొల్ల నరసింహ యాదవ్ అన్నారు.గురువారం స్థానిక ప్రెస్ క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశమైన మాట్లాడుతూ..నిన్నటి దినం బుధవారం రాజధానిలో ప్రధానమంత్రితో భేటీ అయిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏపీ రాష్ట్ర పరిస్థితులను వివరిస్తూ,రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ద్వారా 94 పథకాలకు నిధులను కేటాయిస్తే,గత వైసిపి ప్రభుత్వం ఆ నిధులను దారి మళ్లించి ప్రజల సంక్షేమాన్ని గండి కొట్టారు.ఏపీ అభివృద్ధికి సంబంధించిన అంశాలను ప్రధాని దృష్టికి సీఎం చంద్రబాబు తీసుకువెళ్లి తగినన్ని నిధులను వెంటనే మంజూరు చేయాలని కూడా కోరడం జరిగిందన్నారు. పోలవరం, అమరావతి నిర్మాణాలకు నిధులను మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.విశాఖ రైల్వే జోన్ శంకుస్థాపనకు ప్రధానిని ఆహ్వానించడం,అలాగే మిగిలిన కేంద్ర మంత్రులైన అమిత్ షా,నిర్మల సీతారామన్ లను కలిసి ఏపీ అభివృద్ధి కోసం మరిన్ని నిధులను సత్వరమే అందజేయాలని మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్రం నిధుల కోసం ప్రతిక్షణం ఆలోచిస్తున్న వారి సంకల్పం, పట్టుదల అభినందనీయమని కొనియాడారు. తిరుపతి, చుట్టుప్రక్కల ఉన్న ఇనాం భూములపై,మీడియా మిత్రులతో మాట్లాడుతూ ఇనాం డిటి నుండి దొంగ పట్టాలు పొంది వైసిపి ప్రభుత్వ హయాంలో ఆర్డీవోల వద్ద స్టే పొంది,అలాగే ఎండోమెంట్ భూములకు రెవెన్యూ కోర్టులు, కోర్టులో గల స్టేలు చూపిస్తూ ఇప్పటికీ అక్రమంగా ఆక్రమణలు చేసి, భవంతులు నిర్మిస్తున్నారని తెలియజేశారు. ఈ కుట్ర వెనుక అప్పటి జిల్లా మంత్రితో పాటు అనేక మంది వైసిపి పెద్దలు,ఎమ్మెల్యేల హస్తం ఉంది. గత 5 ఏళ్ళగా అధికారులు స్టే వెకేషన్ చేయించడం,అప్పీలు వెళ్లకుండా ఎందుకు చర్యలు తీసుకోలేదన్నారు. ఎలాంటి చర్యలు తీసుకోలేదు కాబట్టి తిరుపతి చుట్టుపక్కల కుంటలు, చెరువులు, వాగులు ఇలా వాటర్ కోర్సు పోరంబోకు భూములు ఆక్రమణలకు గురయ్యాయి అని వివరించారు. దీని వల్ల తిరుపతి లోతట్టు



ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయి. ఇంకా మఠం భూములు ఎయిర్ బైపాస్, రాస్ బిల్డింగ్ చుట్టుపక్కల, తిరుపతి అర్బన్ తహసీల్దార్ కార్యాలయం పక్కనే ఆక్రమణలు, నిర్మాణాలు జరుగుతున్నాయని తెలియజేశారు. అలాగే పెద్దిరెడ్డి ఇంటి చుట్టుపక్కల అతని ఆక్రమణలు, వైకుంఠపురం ఆర్చీ వద్ద, బాలాజీ డైరీ వద్ద, ఇలా అనేక ప్రాంతాల్లో మఠం భూములు ఆక్రమణలకు గురయ్యాయి.గత వైసిపి ప్రభుత్వ హయాంలో స్వర్ణముఖి నది పరివాహక ప్రాంతంలో ఆక్రమణకు అంతు లేకుండా పోయింది. అలాగే శ్రీకాళహస్తి పరిసరాల్లో భూ కుంభకోణంకు అంతే లేదు. భూమన కుటుంబీకులు తిరుపతి నగర వీధులు సుందరీకరణ పేరిట చేసిన అక్రమాలు,టిటిడిలో చేసిన అక్రమాలు వెలుగులోకి వచ్చాయి.తిరుపతి జిల్లా పారిశ్రామిక అభివృద్ధి కోసం జిల్లా వ్యాప్తంగా 500 ఎకరాలు సమీకరించడం కోసం ఆదేశించిన సమయంలో ఇప్పటికైనా దేవాదాయ, రెవెన్యూ అధికారులు మేలుకొని వైసిపి హయాంలో అక్రమ పద్ధతుల్లో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి,బియ్యపు మధుసూదన్ రెడ్డి, మాజీ మంత్రి ఆర్కే రోజా, తదితర వైసిపి ముఖ్య నాయకులు స్వాధీనం చేసుకున్న వారి అధీనంలో ఉన్న భూములను విడిపించడం జరుగు తుందని, ఆ భూములను ప్రభుత్వ అవసరాలకు అంటే పరిశ్రమలకు, ఐటి కంపెనీలు స్థాపనకు ముందుకు వస్తున్న పారిశ్రామిక వేత్తలకు, పేదలకు ఇళ్ల స్థలాలు, టిటిడి ఉద్యోగస్తుల ఇతర అవసరాలకు ఉపయోగపడే విధంగా, ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు,అభివృద్ధికి మూలం భూమి అన్నారు. ప్రస్తుతం ఆక్రమణదారుల చెరలో ఉన్న భూములను విడిపించుకుని వాటిని కాపాడేందుకు ప్రభుత్వం ఉన్నతాధికారులు లీగల్ పరంగా చర్యలు తీసుకునేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిర్దిష్టమైన ప్రణాళికతో చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్‌కు అభివృద్ధి కోసం గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో మాట్లాడి,అనుమతులు నిధులు సేకరణ కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కష్టపడుతున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో జగన్ నాయకత్వంలో గత ప్రభుత్వంలో మంత్రులుగా పని చేసిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,రోజా,ఎమ్మెల్యేలు చెవిరెడ్డి భాస్కర రెడ్డి, కరుణాకర్ రెడ్డి, బియ్యపు మధుసూదన్ రెడ్డి చేసిన రూ."2000 కోట్ల భూ ధందా" పై విచారణ చేపడతామని నరసింహ యాదవ్ స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కార్పొరేటర్ ఆర్సి మునికృష్ణ,మున్సిపల్ మాజీ కౌన్సిలర్ హేమంత్ యాదవ్, తిరుపతి పార్లమెంట్ కార్యాలయం కార్యదర్శి చేజర్ల మనోహరాచారి, తిరుపతి జిల్లా కార్యదర్శి అమ్మ గుంట యశ్వంత్ రెడ్డి,తిరుపతి జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు రవిశంకర్ యాదవ్ (సుబ్బు), గిరి,శంకర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఎంఐపి, ఉద్యాన వన శాఖలు నిర్దేశిత లక్ష్యాలను సాధించాలి: కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఉద్యానవన శాఖ, ఏపీఎంఐపి వారు రైతులకు ఉద్యాన పంటలపై అవగాహన కల్పించి వార్షిక లక్ష్యాల మేరకు పురోగతి ప్రణాళిక బద్ధంగా సాధించాలని, ఆ దిశగా అధికారుల పనితీరు ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నందు ఉద్యాన శాఖ అధికారులు, ఆంధ్ర ప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రోగ్రాం అధికారి, వారి సిబ్బంది పనితీరుపై సమీక్ష నిర్వహించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్య సాధన దిశగా, రైతులకు మేలు చేకూర్చేలా జిల్లాలో సదరు శాఖలు పని చేయాలని సూచించారు. ఉద్యాన శాఖ వారు 15% గ్రోత్ రేట్ హార్టికల్చర్ లో వచ్చేలా ప్రణాలికలు, ఆయిల్ పామ్ నిర్దేశిత లక్ష్యాల సాధన, నాణ్యమైన విత్తనాల ఉత్పత్తి, పంపిణీ హార్టికల్చర్ ద్వారా రైతులకు అందించేలా ఉండాలి అన్నారు. క్రాప్ డైవర్సిఫికేషన్ పై దృష్టి సారించాలని సూచించారు. గ్రోత్ ఇంజిన్ లలో మనకు మామిడి, యాసిడ్ లైమ్ రెండు కూడా ఫోకస్ అని జిల్లా ఉద్యాన శాఖ అధికారి దశరథ రామి రెడ్డి తెలిపారు. ఉద్యాన శాఖ అధికారులు సక్రమంగా ఎంఐడిహెచ్ పథకాలు, ఆర్కేవివై పథకాల ద్వారా హైబ్రిడ్ కూరగాయల పంటలు విస్తరణ పథకం మరియు పూల సాగు విస్తరణ పథకం పై మరింత దృష్టి సారించి పురోగతి సాధించాలని అన్నారు. మెకనైజేషన్ పై ప్రత్యేక దృష్టి సారించి, రైతు ఉత్పత్తి దారుల సంఘాలను త్వరగా ఏర్పాటు చేయించాలని ఉద్యాన శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అధికారులు సిబ్బంది తమ లక్ష్యాలను తప్పక సాధించాలని, ఎలాంటి అలసత్వం ఉన్నా చర్యలు తప్పక ఉంటాయని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రోగ్రాం అధికారి సతీష్ వివరిస్తూ తక్కువ నీటితో ఎక్కువ పంట దిగుబడి కి స్ప్రింక్లర్లు, డ్రిప్ మెటీరియల్ సబ్సిడీ తో ప్రభుత్వ నిబంధనల మేరకు అందిస్తున్నామని వివరించారు. రెయిన్ పోర్ట్ మెటీరియల్ వాడకం వేరుశెనగ పంటకు ఎక్కువగా ఉపయోగకరంగా ఉంటుందని, తదనుగుణంగా దానిని ప్రమోట్ చేస్తున్నామని తెలిపారు. బొప్పాయి, మామిడి, యాసిడ్ లైమ్ తదితర పంటలు జిల్లాలో పండిస్తున్నారని తెలిపారు. అధికారులు ఈ సమీక్షలో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా కలెక్టర్‌కు వివరించారు. సమావేశంలో క్షేత్రస్థాయి హార్టికల్చర్ అధికారులు, ఏపీఎంఐపి సిబ్బంది పాల్గొన్నారు.





## అధ్వాన స్థితిలో పూతలపట్టు -పెనుమూరు రోడ్డు

### – అవస్థలు పడుతున్న ప్రయాణికులు పట్టించుకోని అధికారులు

**పూతలపట్టు మేజర్‌న్యూస్:** పూతలపట్టు మండలం కేంద్రం నుండి పోలవరం మీదుగా పెనుమూరుకి వెళ్లే రహదారి అడుసు గుంతలుగా మారి అద్వాన స్థితికి చేరుకుందని దీనివలన అనేక ఇబ్బందులు పడుతున్నామని పలువురు ప్రయాణికులు ఆవేదన చెందారు పూతలపట్టు నుండి పెనుమూరుకి 15 కిలోమీటర్లు దూరం ఉంది ప్రతిరోజు పోలవరం మీదుగా పెనుమూరుకి కార్లు,ఆటోలు, ద్విచక్ర వాహనాలలో ఎక్కువగా తిరుగుతుంటారు అదేవిధంగా పెనుమూరు నుండి పూతలపట్టికి వివిధ రకాల పనులు మీదుగా పలు వాహనాలు ద్వారా ప్రయాణిస్తుంటారు అయితే ఈ రోడ్డు గత సంవత్సర కాలంగా గుంతల మయమైంది దీంతో వాహనాలు ప్రయాణించాలంటే మరమ్మత్తులు నోచుకోని అనేక ఇబ్బందులు పడుతున్నామని వాహన సోదరులు వాపోతున్నారు ఈ రోడ్డు మరమత్తులో నోచుకోవడం చేత పగటిపూట కాకుండా రాత్రిపూట తిరగాలన్న అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని పలువురు వాహన సోదరులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు కాబట్టి జిల్లా అధికారులు స్పందించి పూతలపట్టు-పెనుమూరు రోడ్డు మరమ్మత్తులు చేయాలని కోరుతున్నారు.



# భూమి సమస్య పరిష్కరించాలని ధర్నా

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** గంగవరం మండలం నడింపల్లి భూమి సమస్యను పరిష్కరించాలని కోరుతూ పలమనేరు జాతీయ మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో గురువారం గంగవరం తహసిల్దార్ కార్యాలయం ఎదుట బాధితులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మానవ హక్కుల జిల్లా నాయకులు డి.వి.మునిరత్నం మాట్లాడుతూ పూర్వీకుల నుండి నడింపల్లి చెంగప్పకు సంక్రమించిన సర్వే నెంబర్ 691 /4ఎ లో 2 ఎకరాల42 సెంట్లు భూమిని సాగు చేసుకుని జీవించేవారిని, సదరు భూమి రెవిన్యూ అధికారుల వైఫల్యంతో చెంగప్ప సమీప బంధువైన అనమక్క పేరున ఆన్లైన్లో నమోదు చేశారని తెలిపారు. జరిగిన పొరపాటును సరిదిద్దమని బాధితులు తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగిన స్పందించలేదని, బాధితులు విధి లేని పరిస్థితులలో అధికారుల నిర్లక్ష్య వైఖరిని ఎండగడుతూ ధర్నా చేయాల్సి వచ్చిందన్నారు. దీన్ని ఆసరాగా తీసుకున్న బైరెడ్డిపల్లి మండలం ఇల్లూరు గ్రామ నివాసి అనమక్కకు మద్దతుగా తన అధికార బలాన్ని ప్రయోగించి బాధిత మహిళలైన కాంతమ్మ, ధనమ్మ, కృష్ణమ్మలను భయభ్రాంతులకు గురి చేయడం దుర్మార్గమన్నారు. అతని వేధింపులు తట్టుకోలేక బాధితులు జాతీయ మానవ హక్కుల సంస్థను ఆశ్రయించారన్నారు. రెవిన్యూ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి న్యాయపరమైన చెంగప్ప భూమిని ఆయన వారసులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇల్లూరు వాసి రాజకీయ వేధింపులు నుండి బాధితులకు రక్షణ కల్పించి అతనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి అన్యాయంగా అనమక్క పై పెట్టాలనుకుంటున్న మ్యూటేషన్ ను నిలుపుదల చేయాలని లేని పక్షంలో బాధితులకు అండగా నిలిచి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మునిరత్నం, సరస్వతి, నాగార్జున గాయత్రి, గుర్రం సుబ్రహ్మణ్యం, నాగరాజు, సాంబశివ, గంగప్ప, హనుమప్ప, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.




## టీడీపీ సీనియర్ నాయకుడు సుబ్బరామ నాయుడు మృతి బాధాకరం

–ఎమ్మెల్యే పులివర్తి నాని



**రామచంద్రాపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని మిట్టూరు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు కె.సుబ్బరామ నాయుడు మృతి చెందిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని స్థానిక నాయకులతో కలిసి కె.సుబ్బరామ నాయుడు పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



**ప్రసాద్ నాయుడు కర్మక్రియలకు ఎమ్మెల్యే హాజరు:** మండలంలోని పెద్దినాయుడు కండ్రిగ గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త ప్రసాద్ నాయుడు కర్మక్రియలకు హాజరైన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని స్థానిక నాయకులతో కలిసి ప్రసాద్ నాయుడు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులతో భూ సమస్యల పరిష్కారం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** రెవెన్యూ సదస్సు వేదికగా భూ సమస్యలు ఉన్నవారు వారి వారి సమస్యలు త్వరితగతిన పరిష్కరించుకోవచ్చని తాసిల్దార్ నాగరాజు అన్నారు. మండలంలోని ఈదు వారిపల్లి రెవెన్యూ గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలోని భూ సమస్యలపై అర్జీలు స్వీకరించి త్వరితగట్టిన వారి సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. సమస్యలు తెలుసుకుని వారి సమస్యలను ఆన్లైన్ చేసి వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు ఈ రెవిన్యూ సదస్సులు చక్కటి పరిష్కార వేదిక అని ఆయన తెలిపారు. ఈ సదస్సులో ఏడు అర్జీలు వచ్చినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ త్యాగరాజు, ఆర్ ఐ కిరణ్ కుమార్, మండల సర్వేర్ బాబు, సబ్ రిజిస్టర్ సత్య ప్రసాద్, అనుబంధ శాఖ అధికారులు వీఆర్వోలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుడి మృతికి సంతాపం



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగర పాలక సంస్థ పరిధిలో ఆప్కాస్ ద్వారా విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికుడు రెడ్డప్ప మృతిపై ఎంహెచ్వో డా. లోకేష్ సంతాపం వ్యక్తం చేశారు. గురువారం చిత్తూరు రూరల్ మండలం కోట్రకోన గ్రామంలోని గృహానికి వెళ్లి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ నుండి మట్టి ఖర్చులు రూ.15వేలు కుటుంబ సభ్యులకు అందించారు. శానిటరీ ఇన్స్పెక్టర్ లోకానాథం, నగరపాలక ఉద్యోగులు మృతుడికి నివాళులు అర్పించారు.

## మున్సిపాలిటీలో ఎల్ఇడి వెలుగులు



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపల్ పరిధిలోని 3వ వార్డులో గురువారం చెరువు కట్ట నుండి బైపాస్ రోడ్డు వరకు బటర్ ఫ్లై ఎల్ఇడి లైట్స్‌ను తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుప్పం పట్టణం అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఒకవైపు ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ, మరో వైపు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కుప్పం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, కౌన్సిలర్ దాము, సోము,మైనారిటీ అధ్యక్షుడు జాకీర్, కాణిపాకం మాజీ డైరెక్టర్ వెంకటేష్, టీటీడీ పాలమండలి సభ్యుడు శాంత రామ్,తదితర నాయకులు పాల్గొన్నారు.

## పేద మహిళలకు బట్టలు పంపిణీ



**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో సీత శ్రీకాంత్ వర్ధంతి సందర్భంగా తల్లి సీత మంజుల, సోదరి సీత శ్రీవిద్య సహకారంతో 50 మంది నిరుపేద మహిళలకు చీరలు మరియు వెజిటబుల్ బిర్యాని పంపిణీ చేయడం జరిగింది. ఈ సంధర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ సీతా శ్రీకాంత్ పేరు మీద మరెన్నో కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చంద్రశేఖర్ పిల్లిళ్ల శ్రీనివాసులు, రిటైర్డ్ ఎస్సై ప్రభాకర్, కె ఆర్ ఎం, పోతిరెడ్డి పెంచలయ్య, మల్లికార్జున, శ్యాము, గాయత్రి స్కూల్ కరస్పాండెంట్, శివ కుమార్ రెడ్డి కోట వెంకటేశ్వర్లు, డిష్ నాగరాజు, సంచి ముని ప్రసాదు, కృష్ణారెడ్డి కోట శ్రీనివాసులు,నాగేంద్ర ,శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## రుయా ఆసుపత్రి సిఎస్ఆర్ఎంఓగా బి. సుబ్బ లక్ష్మమ్మ



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** రుయా ఆసుపత్రి సిఎస్ఆర్ ఎంఓగా డా. బి. సుబ్బ లక్ష్మమ్మ బాధ్యతలు చేపట్టిన అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్‌ని మర్యాద పూర్వకంగా స్థానిక కలెక్టరేట్ నందు గురువారం కలిసి పుష్ప గుచ్ఛాలు సమర్పించారు.

## వైసిపి పోరుబాటను జయప్రదం చేయండి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు చంద్రగిరిలో శుక్రవారం నిర్వహించే పోరుబాటను జయప్రదం చేయాలని రామచంద్రపురం మండల వైసిపి మండల అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం రామచంద్రపురంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చంద్రగిరి ఇన్చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే పోరుబాట కార్యక్రమానికి పార్టీ నాయకులు కార్యకర్తలు జగనన్న అభిమానులు భారీ ఎత్తున తరలిరావాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు విద్యుత్ చార్జీలను పెంచబోమని ఇచ్చిన హామీ తుంగలో తొక్కి ప్రజలు నడ్డి విరిచేలా విద్యుత్ చార్జీలు పెంచిందని పెంచిన చార్జీలను తగ్గించే వరకు పోరుబాట కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఉన్న బోనుపల్లిలో చిచ్చులు పెట్టకండి

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని బోనుపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన ముని సుబ్రమణ్యం మృతిపై కుటుంబ సభ్యుల ఆవేదన వైయస్సార్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ముని సుబ్రమణ్యం మృతిపై సమగ్ర విచారణ జరిగి వారి కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని వారికి అండగా నిలబడిన దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, తొట్టంబేడు మండల అధ్యక్షుడు ఉన్నం వాసు నాయుడు, మాజీ ఎంపీపీ కోవి చంద్రయ్య నాయుడు డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ మా కుటుంబ సభ్యులు ఆస్తి తగాదాలలో మీ రాజకీయ జోక్యం ఎందుకు జోక్యం చేసుకున్నారని ఆవేదన చెందారు. మా అన్న మృతిపై సమగ్ర దర్యాప్తు జరపాలని ముని సుబ్రమణ్యం తమ్ము డు ఆనంద్ ఆవేదనతో తెలిపారు. కార్యక్రమంలో బోనుపల్లి గ్రామ స్తులు, పత్తిమీర మండలం వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేడు పలుచోట్ల విద్యుత్ అంతరాయం

**సూళ్లూరుపేట, మేజర్ న్యూస్:** సులూరుపేట పట్టణంలో 11 కెవి లైన్ ఏ బి సీరియల్స్ స్విచ్ లను అమర్చేందుకు శుక్రవారం ఉదయం 9 నుంచి 2:00 వరకు పొట్టి శ్రీరాములు వీధి,ఆఫ్ఘాన్ స్ట్రీట్, రైల్వేస్టేషన్ రోడ్ ,ఓల్డ్ జాబిల్లి ఐస్ క్రీమ్ ఏరియా వరకు పవర్ కట్ చేసి పనులను చేయనున్నారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయత్రం 6 గంటల వరకు చేపల మార్కెట్, గవండ్ల వీధి, మార్కెట్ రోడ్, పరమేశ్వరి నగర్, సాయి నగర్ లో విద్యుత్ అధికారులు పవర్ కట్ చేసి పనులను చేయనున్నారు . కావున పట్టణ ప్రజలు విద్యుత్ అధికారులకు సహకరించవలసిందిగా విద్యుత్ శాఖ ఏడి కోరారు.

## రెవెన్యూ సదస్సుకు 9 ఫిర్యాదులు

**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** మండలంలోని లద్దిగం సచివాలయం వద్ద జరిగిన రెవెన్యూ సదస్సుకు డిప్యూటీ తహశీల్దార్ మాధవి హాజరైనారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ మాట్లాడుతూ భూసమస్యల పరిష్కారమే ధ్యేయంగా భూములకు,కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ, సర్వే సంబంధించిన సమస్యలను పరిష్కరించే దిశలో ఒక నిర్దేశిత ప్రణాళికతో రెవెన్యూ సదస్సులను నిర్వహించడానికి షెడ్యూల్ తయారు చేశామన్నారు. అధికారుల బృందం ప్రతి రెవెన్యూ గ్రామాన్ని సందర్శించి ఫ్రీహోల్డ్, సెక్షన్ 22ఏ తదితర రెవెన్యూ సమస్యలను పరిష్కరించే దిశలో అధికార యంత్రాంగం గ్రామ స్థాయిలో అందుబాటులో ఉండి పరిష్కార దిశగా చర్యలు తీసుకున్నారన్నారు. అనంతరం గ్రామస్తుల నుండి పిర్యాదులు స్వీకరించారు. మొత్తం 9 ఫిర్యాదులు అందాయని ఆవిడ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం నాయకులు, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ భారతి,మండల సర్వేయర్ గుణశేఖర్, వి.ఆర్.ఓలు ఈశ్వరయ్య, మల్లికార్జున రెడ్డి, వెంకట్రమణ, రవినాయక్, విజయకుమార్ రెడ్డి, శ్రీజ, మంజుల, రెడ్డెప్ప, జ్యోతి, సుప్రియ, సుగుణమ్మ, యశోధ, సర్వేయర్లు, మణి, మోహన్ సిబ్బంది, దేవాదాయ శాఖ,అటవీ శాఖ, రిజిస్ట్రేషన్ శాఖ, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పి కొత్తకోట రెవెన్యూ సదస్సుకు విశేష స్పందన



**పూతలపట్టు మేజర్‌న్యూస్:** మండలంలోని పి కొత్తకోటలో జరిగిన రెవెన్యూ సదస్సుకు విశేష స్పందన వచ్చింది. రెవెన్యూ సదస్సులో భాగంగా గురువారం పి కొత్తకోటలో సదస్సు జరిగింది. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో ప్రజలు వచ్చి భూ సమస్యలపై అర్జీలు ఇచ్చారు ప్రతి అర్జీకి రెవెన్యూ సిబ్బందికి రసీదులు అందించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ గుర్రప్ప మాట్లాడుతూ రెవెన్యూ సదస్కు వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి వీఆర్వో సర్వేయర్‌ను పంపించి భూములను పరిశీలించి ప్రజలకు న్యాయం చేస్తామని ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మజారాణి.వీఆర్వో చంద్రబాబు. సబ్ రిజిస్టర్ఎండోమెంట్అధికారులు గౌస్య బేగం.కిషోర్ రెడ్డి టీ డి పి నాయకులు నేతాజీ నాయుడు. రెవెన్యూ, సచివాలయం, సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## వైభవంగా గొబ్బెమ్మ గ్రామోత్సవం



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో ధనుర్మాసం సందర్భంగా గొబ్బెమ్మ ఉత్సవ విగ్రహాన్ని పలు రకాలు పుష్పాలతో శోభామయంగా అలంకరించి విశేష పూజల నిర్వహించి దీప దూప నైవేద్యాలు సమర్పించారు అనంతరం గొబ్బెమ్మ నగరోత్సవాన్ని కనులపండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టెంపుల్స్ ఇన్‌స్పెక్టర్ హరిబాబు యాదవ్, దేవస్థానం అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# ఈనెల 28న డయల్ యువర్ ఈఓ

**తిరుమల, మేజర్‌న్యూస్:** టీటీడీ 'డయల్ యువర్ ఈవో' కార్యక్రమం డిసెంబరు 28వ తేదీ ఉదయం 9 నుండి 10 గంటల వరకు తిరుమల అన్నమయ్య భవనంలో జరుగనుంది. ఈ కార్యక్రమాన్ని శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది.ఈ కార్యక్రమంలో భక్తులు తమ సందేహాలను, సూచనలను టీటీడీ ఈవో జె.శ్యామలరావుకి ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి తెలుపవచ్చు. ఇందుకు భక్తులు సంప్రదించవలసిన నెంబరు 0877-2263261.

# సీఎం చంద్రబాబు నాయుడు కలిసిన మాజీ ఎంపీపీ

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** సీఎం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయం కార్యాలయం నందు, గంగాధర నెల్లూరు నియోజకవర్గం మండలం మాజీ ఎంపీపీ, తెలుగు రాష్ట్ర రైతు కార్యనిర్వాహక కార్యదర్శి మాదిరాజు జనార్దన్ రాజు, కుమారుడు మురళీక్రిష్ణా మర్యాద పూర్వకంగగా కలిశారు. అంతేకాకుండా కొన్ని ముఖ్యమైన అంశాలపై, పలు అభివృద్ధి విషయాలపై సీఎం మాట్లాడారు. వీటిపై ముఖ్యమంత్రి సానుకూలంగ స్పందించి , రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వం మరెన్నో మంచి కార్యక్రమాలు చేపడుతుందని వారికి భరోసా ఇవ్వడం జరిగింది.



# జనసేన పార్టీ ఆధ్వర్యంలో అన్నదానం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా ఆధ్వర్యంలో ఆంధ్రుల అన్నపూర్ణ శ్రీమతి డొక్కా సీతమ్మ స్ఫూర్తితో శ్రీకాళహస్తి పట్టణంలో ప్రతి గురువారం మధ్యాహ్నం బస్టాండ్ సెంటర్లో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. గురువారం 24 వవారం బస్టాండ్ సెంటర్లో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తోట గణేష్, తొట్టంబేడు మండల ఇంచార్జ్ పేట చంద్రశేఖర్, ఐటి కోఆర్డినేటర్ కావలి శివకుమార్, ఉపాధ్యక్షులు తేజ, రవి కుమార్ రెడ్డి, పేట చిరంజీవి, సురేష్, హేమంత్ కుమార్, దినేష్, కొప్పాల వెంకటేష్, లక్ష్మన్, ఉదయ్, శ్రీనివాసులు ముని చంద్ర. వెంకటరమణ యాదవ్. దినేష్, సాయి, దినేష్, గోపి, నవీన్, తులసి, రమేష్, హరి,, మహేష్ మనీ, కత్తిమని, వెంకటేష్, యాసిన్ బాషా, చందు, మున్నా, రాజా, బాలాజీ, వీర మహిళలు, కవిత, రాజ్యలక్ష్మి, లక్ష్మి, శారద, గాయత్రి, బత్తేమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# అమాస మునిరెడ్డి కర్మ క్రియల్లో మాజీ ఎమ్మెల్యే బియ్యపు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మండలంలోని ఊరందూరు గ్రామ వైస్సార్సీపీ మండల సీనియర్ నాయకులు అమాస చంద్రశేఖర్ రెడ్డి తండ్రి అమాస ముని రెడ్డి(75) ఈ నెల 16న మృతి చెందారు. ఆ సమయంలో శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి స్థానికంగా లేకపోవటంతో గురువారం ఊరందూరు గ్రామంలో జరిగిన కర్మక్రియలలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం ముని రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల అర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కాపిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, దిలీప్, నవీన్ తదితరులు ఉన్నారు.



# నూతన మారెమ్మ గుడి ప్రారంభోత్సవం



**పలమనేరు, మేజర్‌న్యూస్:** రూరల్ మండలంలోని నలగంపల్లి సమీపంలోని గోపాలపురం గ్రామంలో నూతనంగా 15 లక్షల రూపాయల వ్యయంతో మారెమ్మ దేవాలయాన్ని గ్రామస్తుల సహకారంతో నిర్మించడం జరిగింది. ఆ దేవాలయాన్ని బుధవారం ఉదయంవేద మంత్రాలతోఅర్చకులు గ్రామస్తులతో కలిసి దేవాలయాన్ని ప్రారంభించారు. ఈ పూజ కార్యక్రమానికి గణేష్ యాదవ్ దంపతులు హాజరైనారు.అనంతరం గ్రామస్తులు వారికి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం మారెమ్మ తల్లికి ప్రత్యేక అభిషేకాలు పూజలునిర్వహించారు. మారెమ్మ తల్లిని దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలనుఅందించారు.

# ప్రభుత్వ పాఠశాల పిల్లలకు కూచిపూడి నాట్య ప్రదర్శన

**పలమనేరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న 15 మంది పిల్లలకు గురువారం నుండి జాయినింగ్ డాట్ ఫౌండేషన్ వారి సహకారంతో డాక్టర్ రజిని ఆధ్వర్యంలో పిల్లలకు కూచిపూడి నాట్య ప్రదర్శననేర్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి తులసీనాదం నాయుడు హాజరై మాట్లాడుతూ... నార్త్ పాఠశాలలో చదువుకుంటున్న బాలికలకుజాయినింగ్ డాట్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పిల్లలకు కూచిపూడి నేర్పించడం తనకెంతో సంతోషంగా ఉందనిడాక్టర్ రజనీ తెలిపారు.కూచిపూడి నాట్యం నేర్చుకున్నఅనంతరం వారికి పరీక్షలు నిర్వహించిసర్టిఫికెట్లు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన ర్యాలీ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ది స్కూల్ ఆవరణంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రతా నియమాలు పాటించడంపై సభ నిర్వహించారు. వాహనచోదకులు ప్రమాదాలు బారిన పడకుండా ఉండాలంటే అత్యంత కీలకమైన పాత్ర ప్రజలుపై ఉంది. వారు పలు జాగ్రత్తలు తీసుకోవాలని వారికి అవగాహన సభను పోలీసు అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యాతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కోలా ఆనంద్ సభలో పాల్గొన్నారు. పోలీసు అధికారులు నిర్వహించిన రోడ్డు భద్రతా చర్యలను గురించి కోలా ఆనంద్ కొనియాడారు. పోలీసు శాఖ సిబ్బందికి హెల్మెట్స్ లను స్థానిక డీఎస్పీ కె.ఎన్. మూర్తి, కోలా ఆనంద్ స్థానిక సిఐలు నాయక్, తిమ్మయ్య, గోపి, వెంకటేశ్వర్లు కలసి వారి సిబ్బందికి హెల్మెట్లుతో శిరస్సుధారణ చేశారు. తదుపరి డీఎస్పీ, కోలా ఆనంద్, సిఐలు కలసి శాంతికి చిహ్నంగా పావురాలు, బెలూన్స్ గాలి వదిలారు. అనంతరం పోలీసు శాఖ, పుర ప్రజలు, బీజేపీ నేతలు. శ్రీకాళహస్తి పట్టణంలో సుమారుగా 600 మంది విద్యార్థిని, విద్యార్థులు భారీ సంఖ్యతో ది స్కూల్ నుంచి భారీ ర్యాలీగా బయలుదేరి, వియంసి సర్కిల్, జయరాం రావు వీధి, బజార్ వీధి, తేరు వీధి, నెహ్రూ రోడ్డు, సినిమా వీధి, పాత మద్రాసు బస్టాండు గుండా ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహం ఆవరణంలో విద్యార్థులను రౌండ్ ఏర్పాటు చేసి కోలా ఆనంద్. డీఎస్పీ రోడ్డు ప్రమాదాలను నివారించే అంశాలు గురించి ప్రసంగించారు. తదుపరి కోలా ఆనంద్ విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పుర వీధుల్లో ఊరేగుతూ నినాదాలు చేస్తూ ఉంటే జనాలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక డీఎస్పీ కె. నరసింహా మూర్తి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్. సిఐలు ఎం. తిమ్మయ్య, ఎం. రవి నాయక్, డి గోపి. సి. వెంకటేశ్వర్లు. ఎస్ఐలు సుధాకర్‌రెడ్డి. విశ్వనాథం నాయుడు, కానిస్టేబులు, బీజేపీ నేతలు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, గరికపాటి రమేష్ బాబు, ఎస్వీ రమణ, సజ్జలు హరీష్, ఆర్. హరీష్ రెడ్డి, భరత్ కుమార్ నాయుడు,,నగరి పోలయ్య, బైక్ షోరూమ్ బజాజ్ మురళీ కృష్ణ రెడ్డి, సుజికి రవి, టీవీస్ రమణయ్య, యమహా షో రూమ్ సుధాకర్, కటికం చెందు రాయల్, కొండమిట్ట రవి రాయల్, నాని, సిద్ధూ, బిందు కుమార్, శింగమాల కుమార్, కోలా మురళీ, పవన్ మారి, గురజాల హరీష్, ఇత్తడి మహేష్, చిన్న, ఇత్తడి కిరణ్, వెంకీ, తులసి, ధనుష్ తదితరులు పాల్గొన్నారు.



# కార్మికులు గుండె చప్పుడు వంగవీటి మోహన్ రంగ

- వైకాపా నేత అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం ఏరియా హాస్పిటల్ వంగవీటి మోహన్ రంగ సర్కిల్ వద్ద 36వ వర్ధంతి వేడుకలు శ్రీకాళహస్తి బలిజలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. ముందుగా వంగవీటి మోహన్ రంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ కాపు కులస్తుడు వంగవీటి మోహన్ రంగా 36 వవర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అదేవిధంగా మోహన్ రంగా ఒక కులానికి పరిమితం కాకుండా అన్ని కులాలలోనూ అన్ని వర్గాలలోను ఎంతో సహాయ సహకారాలు అందించి 36 సంవత్సరాలు పూర్తవుతున్న ఇప్పటికీ కూడా అందరి గుండెల్లో చిరస్థాయిగా ఉండడం ఆయన చేసిన సేవే కారణం అన్నారు. ముఖ్యంగా రిక్షా కార్మికులు ఆటో కార్మికులు జీపు కార్మికులు లారీ కార్మికులు అందరి కష్టసుఖాల్లో ఆయన భాగమైనదని ఈరోజుకి అదనిస్మరిస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి బలిజ నాయకులు ఉప్పు కిష్టయ్య, పూల కృష్ణమూర్తి, స్వర్ణ మూర్తి, అంజూరు వెంకటేష్ బాబు, కొట్టే సత్యనారాయణ, పురుషోత్తం బాబు, మండల చంద్రమౌళి, పూడి రవి కుమార్, సిద్ధులుగారి ప్రసాద్,కంట ఉదయ్ కుమార్, సాధనమున్న రాయల్, ఉత్తరాది శరవణ కుమార్, శ్రీవారి సురేష్, సెన్నీరు కుప్పం, చింతామణి యానాది, వేలూరు రమేష్, పత్తి మనీ,వల్లం గోపి,రవి, గోపాల్, నాగమల్లి రాజశేఖర్, కొట్టే నరేష్, కంద్రిగ భాస్కర్, లక్ష్మీపతి, గంగాధరం, తీగల హరి, కంప సుబ్రహ్మణ్యం, బొగిసం పాలెం కృష్ణ, గొట్టిపూడి చిరంజీవులు, కుంటిపూడి రాజ్ కుమార్, సుబ్రహ్మణ్యం, శ్రీనాథ్, యశ్వంత్, మనీ, సూరి, బాల, కాపు కులస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఆగి ఉన్న లారీని ఢీకొన్న ఈచర్ ... ఈచర్ డ్రైవర్ మృతి

**దొరవారిసత్రం మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కలకత్తా- చెన్నై జాతీయ రహదారి సమీపంలో ఉన్న హర్యానా దాబా వద్ద ఆగి ఉన్న లారీని ఈచర్ మినీ లారీ వెనుక నుండి ఢీ కొట్టింది. ఈ ప్రమాద సంఘటనలో డ్రైవర్ మృతి చెందాడు.వివరాల మేరకు బుధవారం రాత్రి దొరవారిసత్రం గ్రామ సమీపాన ఉన్న హర్యానా దాబా వద్ద చెన్నై వైపు వెళుతూ ఉన్న లారీ టైరు పగిలి ఆగిపోయింది.నెల్లూరు నుండి చెన్నై వైపు వెళుతున్న ఈచర్ మినీ లారీ టైరు పగిలి ఆగి ఉన్న లారీని వెనుక నుండి ఢీకొనడంతో ఢీకొన్న ఈచర్ డ్రైవర్ రాజా కరుపాయల (27) లారీలో ఇరుక్కుపోయారు. ఈ సంఘటన తెలుసుకున్న ఎస్ఐ అజయ్ కుమార్ పరిస్థితిని గమనించి. డ్రైవర్ను రెండు లారీల మధ్య నుండి గ్యాస్ కట్టర్ల సాయంతో బయటకు తీసి చికిత్స నిమిత్తం సూళ్లూరుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో డ్రైవర్ మృతి చెందాడు. చనిపోయిన వ్యక్తి తమిళనాడు రాష్ట్రంలోని, కడలూరు జిల్లా, మరియమ్మ కోవెల్ ప్రాంతానికి చెందిన వాడిగా గుర్తించి.పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని వారి బంధువులకు అప్పగించారు. ఈ సంఘటనపై ఎస్సై అజయ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.





# శివయ్య సేవలో తమిళనాడు గవర్నర్

**శ్రీకాళహస్తి అర్జున్, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు తమిళనాడు రాష్ట్రం గవర్నర్ ఆర్. యన్ రవి కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి విచ్చేశారు. వారి నిదేవస్థానం డిప్యూటీ ఈవో ఎన్.ఆర్ కృష్ణారెడ్డి స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ప్రత్యేక దర్శనం చేయించారు. శ్రీ మృత్యుంజయ స్వామి సన్నిధానం వద్ద తమి ళనాడు రాష్ట్ర గవర్నర్‌కు దేవస్థానం డిప్యూటీవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి శేష వస్త్రంతో సత్కరించి శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళ హస్తీశ్వర స్వామి వారి తీర్థప్రసాదాలను చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీవో ఎన్ఆర్ కృష్ణారెడ్డి, ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, సూపరింటెండెంట్ అండ్ సిఎస్ఓ నాగభూషణం యాదవ్, పిఆర్ఓ రవి, దేవస్థానం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# జాతీయస్థాయి వేమన పద్యాల పోటీలు

**పలమనేరు, మేజర్ న్యూస్:** రానున్న వేమన జయంతిని పురస్కరించుకొని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో పాఠశాల స్థాయి విద్యార్థులకు జనవరి 18 జాతీయస్థాయి పద్య పోటీలు నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు పి.తులసి నాథం నాయుడు తెలిపారు. వందకు పైగా వేమన పద్యాలు చెప్పగలిగే పిల్లలు జనవరి 5వ తేదీ లోపుగా తమ పేర్లును నమోదు చేసుకోవాలన్నారు. 9553429770 నెంబరు కు వాట్సాప్ ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.



## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మహా రాష్ట్ర గవర్నర్

**తిరుమల, మేజర్‌న్యూస్:** వెంకటేశ్వర స్వామి వారిని మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ దర్శించుకున్నారు. గురువారం ఉదయం విఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ మహా ద్వారం వద్ద చేరుకున్న రాధాకృష్ణన్ కు ఆలయ అధికారులు, ఆలయ అర్చకులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రం తో సత్కరించారు. ఆలయం వెలుపల రాధాకృష్ణన్ మీడియాతో మాట్లాడుతూ శాంతి యుతంగా, ఆమోదయోగ్యంగా, ఘర్షణలు లేకుండా నిజాయితీగా మహా రాష్ట్ర ఎన్నికలు జరగాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆ దేవ దేవుడిని ప్రజలు ఎలా అయినా ప్రార్థించ వచ్చు. ఆ స్వేచ్ఛను భగవంతుడు మనకు ఇచ్చాడని స్పష్టం చేశారు.మహిళలపై దాడులు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలన్నారు. కఠినమైన శిక్షల అమలు చేస్తే నేరాలు చేయాలని అనుకునే వారి వెన్నులో వణుకు పుడుతుందని తెలియజేశారు. తప్పు ఎవరు చేసిన కఠిన శిక్షలు విధిస్తేనే మహిళలకు నిజమైన రక్షణ కల్పించిన వారు అవుతామని ఆయన పేర్కొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని టేబుల్ టెన్నిస్ ప్లేయర్ నైనా జైస్వాల్ దర్శించుకున్నారు. గురువారం ఉదయం విఐపి విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై అదనపు ఈఓ సమీక్ష



**తిరుమల, మేజర్‌న్యూస్:** 2025 జనవరి 10 నుండి 19వ తేది వరకు వైకుంఠ ద్వార దర్శనాలు పురస్కరించుకుని చేయాల్సిన ఏర్పాట్లపై టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి, సీవీఎస్వో శ్రీధర్ తో కలిసి గురువారం తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో టీటీడీ విభాగాధిపతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన వైకుంఠ ద్వార దర్శనాలకు తిరుమలలో చేస్తున్న ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సమావేశంలోని ముఖ్యాంశాలు వైకుంఠ ద్వార దర్శన టోకెన్లు జారీ చేయనున్న 9 కేంద్రాల్లో భక్తులకు అసౌకర్యం కలగకుండా టీ, పాలు, కాఫీ పంపిణీ చేయాలన్నారు. పది రోజుల వైకుంఠ ద్వార దర్శనాలకు టోకెన్లు, టికెట్లు ఉన్న భక్తులకు మాత్రమే అనుమతి. కేటాయించిన దర్శన తేదీ రోజున మాత్రమే భక్తులకు తిరుమలకు అనుమతిస్తారన్నారు. ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా పది రోజుల పాటు వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు. చంటి బిడ్డలు, వృద్ధులు, దివ్యాంగులు, రక్షణ, ఎన్ఆర్ఐ, మొదలైన విశేష దర్శనాలు ఈ పది రోజుల పాటు రద్దు. గోవింద మాల భక్తులకు ఎలాంటి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు ఉండవు. దర్శన టోకెన్లు, టికెట్లు కలిగిన భక్తులను మాత్రమే దర్శనాలకు అనుమతిస్తారు. వైకుంఠ ద్వార దర్శన రోజుల్లో గదుల అడ్వాన్స్ రిజర్వేషన్ రద్దు. భక్తులకు ఇబ్బంది తలెత్తకుండా లడ్డూ విక్రయ కేంద్రంలో అన్ని కౌంటర్లు అందుబాటులో ఉండేలా చర్యలు. ప్రతి రోజూ 3.50లక్షల లడ్డూలను అందుబాటులో ఉంచుకుని అదనంగా 3.50లక్షల లడ్డూలు బఫర్‌స్టాక్‌గా ఉంచుకునేందుకు చర్యలు.పోలీసుల సమన్వయంతో అవసరమైన భద్రతా ఏర్పాట్లకు ఆదేశం. ముఖ్యమైన ప్రాంతాల్లో సూచిక బోర్డులు ఏర్పాటు. చలి తీవ్రతకు భక్తులు ఇబ్బంది పడకుండా విశ్రాంతి గృహాల్లో వేడి నీరు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు. భక్తులకు నిరంతరాయంగా అన్న ప్రసాదాలు, తాగు నీరు, టీ, కాఫీ, పాలు, స్నాక్స్ పంపిణీ. వైకుంఠ ఏకాదశి రోజున తిరుమలలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక పార్కింగ్‌లు ఏర్పాటు. పార్కింగ్ వద్ద నుండి క్యూలైన్ వద్దకు వెళ్లేందు కు ఉచిత బస్సులు ఏర్పాటు చేశామన్నారు. తిరుమలలో శోభాయమానంగా విద్యుద్దీపాలు, పుష్పాల అలంకరణపై ప్రత్యేక దృష్టి.మూడు వేల మంది యువ శ్రీవారి సేవకులు, స్కౌట్స్, గైడ్స్ సేవలను క్యూలైన్ల నిర్వహణకు వినియోగం.

## సిసి కెమెరాల కమాండ్ కంట్రోల్ రూం ప్రారంభించిన ఎస్పీ



**వి.కోట, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన వి.కోట మేజర్ గ్రామంలో నేరాలు, ఘోరాలను అరికట్టడానికై సీసీ కెమెరాలు నిఘ అవసరమైనది. కావున చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందాలు విజ్ఞప్తి మేరకు వీకోటలోని దార్శనికుడు, దాత, అమ్మ అక్ష్ అధినేత డాక్టర్ జి.దశరథ రెడ్డి ముందుచొచ్చిసుమారు రూ.7లక్షలతో వి.కోట పట్టణానికి అవసరమైన సిసి కెమెరాలు, పోలీస్ స్టేషన్లో సీసీ కెమెరాల వీక్షణకు సంబంధించిన బిగ్ స్క్రీన్ టీవీను ఉచితంగా ప్రధానం చేసినారు. వీటిని ప్రారంభించడానికి చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు విచ్చేసి కమాండ్ కంట్రోల్ రూమ్ రిబ్బన్ కట్ చేసి సీసీ కెమెరాలు నిఘాను ప్రారంభించినారు. అనంతరం మాట్లాడుతూ వి.కోట మూడు రాష్ట్రాల కూడలి కావున, ఇక్కడ నేరాలు అదుపు చేయడానికి సీసీ కెమెరాల నిఘ అవసరం ఎంతో ఉన్నందువలన, వీటిని ఏర్పాటు చేయడమైనదని తెలియజేసినారు. కార్యక్రమంలో పలమనేరు డిఎస్పి ప్రభాకర్, వి.కోట అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సోమశేఖర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ బాబు, పరశురాం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

**నూతన బస్సు సర్వీసులు ప్రారంభించిన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం**

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలుగు దేశం పార్టీ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నంలు తెలిపారు. గురువారం కుప్పం ఆర్టీసీ బస్టాండులో ఐదు ఆర్టీసీ బస్సు సర్వీసులను ప్రత్యేక పూజలు చేసి వారు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ గడిచిన ఐదు నెలల్లో కుప్పంలో ప్రజల సౌకర్యం కోసం బస్సులు ప్రారంభించామని, గురువారం ఐదు నూతన సర్వీసులు, కుప్పం నుంచి విజయవాడకు రెండు నూతన బస్సులును సర్వీసులను, కుప్పం నుంచి తిరుపతికి మూడు నూతన బస్సు సర్వీసులను ప్రారంభించామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఆర్టీసీని మరింత బలోపేతం చేసి ప్రజలకు మరింత నాణ్యమైన సేవలను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. స్థానికులు, విద్యార్థుల కోరిక మేరకు కుప్పం నుండి విజయవాడకు ప్రత్యేక సర్వీసు ప్రారంభించామన్నారు. గడిచిన ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజల ప్రయాణ సౌకర్యార్థం ఒక్క బస్సు ప్రారంభించలేదని, ఏపీఎస్ఆర్టీసీలో ఉన్నత పదవులు అనుభవించిన వారు సైతం కుప్పంకు ఒక్క బస్సు కేటాయించిన పాపానపోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు నెలలోనే ప్రజల సౌకర్యార్థం అనేక బస్సులను ప్రారంభించినట్లు చెప్పారు. బస్సు సర్వీసులకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు మెంబర్ శాంతారామ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్,కౌన్సిలర్ సోమశేఖర్, జనసేన పార్టీ నరేష్, బిజెపి శివ శంకర్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి ఆర్ముగం, రూరల్ బలిజ సంఘం అధ్యక్షులు డీలర్ వెంకటేష్, రాష్ట్ర వన్యకుల క్షత్రియ డైరెక్టర్ వేణు గోపాల్, ఏపీఎస్ఆర్టీసీ బలరాం, టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ మిషన్ వైస్ చైర్మన్‌ని సన్మానించిన మాజీ ఎంపీపీ

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ మిషన్ వైస్ చైర్మన్‌గా మర్రెడ్డి శ్రీనివాసులు రెడ్డి వైస్ చైర్మన్ పుష్పగుచ్ఛం తో సత్కారస్తున్న , కార్వేటినగరం మండలం మాజీ ఎంపీపీ తెలుగు రాష్ట్ర రైతు కార్యనిర్వాహక కార్యదర్శి మాదిరాజు జనార్దన్ రాజు, చిత్తూరు పార్లమెంటు రైతు నాయకులు నాగేశ్వరరాజు పాల్గొన్నారు.



## పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న చిత్తూరు ఏ డి ఏ ఉమా

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని కేఎం పురం పంచాయతీలో నిర్వహిస్తున్న పొలం పిలుస్తున్న గ్రామసభలో చిత్తూరు ఏడిఏ ఉమా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూసార పరీక్షల ఆధారంగా పంటలు పండించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ పంటలకు బీమా చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అందించే సబ్సిడీ పరికరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పంట భీమా, ఎరువులు యాజమాన్యం తదితర అంశాల గురించి మాట్లాడం జరిగింది, ఈ కార్యక్రమం వ్యవసాయశాఖ అధికారిని హేమలత రైతులు, రైతు క్షేత్ర సిబ్బంది పాల్గొన్నారు.




## ఘనంగా గణిత మేళా

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని డిఎం పురం పంచాయతీలో ఉన్న డీ.ఎం.పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం హెచ్.ఎం కేశవులు అధ్యక్షతన గణితమేళా ఘనంగా నిర్వహించారు. 3నుండి 10వతరగతి వరకు విద్యార్థులు 100కు పైగా గణిత నమూనాలు ప్రదర్శించారు.సకల శాస్త్రాలకు మూలం గణితమని ప్రతి విద్యార్థి భయం లేకుండా గణితాన్ని ఇష్టంగా నేర్చుకుంటే ఉన్నత స్థానానికి ఎదగచ్చని గణిత ఉపాధ్యాయులు రంజిత్ కుమార్ అన్నారు.ప్రపంచ ప్రఖ్యాత భారత గణిత శాస్త్ర వేత్త శ్రీనివాస రామానుజన్ జీవిత విశేషాలు గణితానికి ఆయన చేసిన సేవలు వివరించారు.సూపర్ మ్యాన్ స్పైడర్ మ్యాన్ కన్నా గణిత మనిషి గొప్పవాడంటూ 10వతరగతి విద్యార్థి ధరణి కుమార్ వేషధారణ ఆకట్టుకుంది. గణిత సూత్రాలతో తోరణాలు రూపొందించి అందంగా ప్రాంగణాన్ని అలంకరించారు.నిజ జీవితం లో గణిత చతుర్విధ పరిక్రియలు ప్లస్ ,మైనస్, ఇంటూ, డివైడెడ్ బైల ప్రాముఖ్యతని 5వ తరగతి విద్యార్థులు పాటరూపంలో వివరించారు.కార్యక్రమం లో ఉపాధ్యాయులు సరస్వతి, హరిత, మాలతి, సుమతీ, సుబ్రమణ్యం రెడ్డి, డిల్లి బాబు, చిన్నయ్య చెట్టి, తిరుమల రాజు, రాములు, రంజిత్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యుత్ చార్జీల బాదుడుపై నిరసనకు తరలి రండి

**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో విద్యుత్ చార్జీల బాదుడుకు నిరసనగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు శుక్రవారం కార్వేటి నగరం ధర్మరాజుల ఆలయం నుండి ఏ డి ఈ కార్యాలయం వరకు నిర్వహించ తలపెట్టిన నిరసన కార్యక్రమానికి అందరూ తరలిరావాలని పార్టీ అధ్యక్షులు శేఖర్ రాజు, ఎంపీపీ లతా బాలాజీ కోరారు. స్థానిక ధర్మరాజుల ఆలయ ఉదయం 10:00 గంటలకు ర్యాలీగా వెళ్లి విద్యుత్ శాఖ ఇంజనీర్ కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వనున్నట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, వార్డ్ సభ్యులు,ఇతర ప్రజా ప్రతినిధులు, పంచాయతీ పార్టీ అధ్యక్షులు, పార్టీ ఇన్చార్జిలు, బూత్ కమిటీల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## ఘనంగా ఖాదర్ వలీ గంధ మహోత్సవం

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం కైకాల వీధి హజరత్ ఖాదర్ వలీ గంధ మహోత్సవం గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ దర్గా పీఠాధిపతి దీలు సాహెబ్ ఆధ్వర్యంలో ఉత్సవాలు నయనానందకరంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా దర్గాలో పూల చాదర్ సమర్పించి ఫాతేహా చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నాతియ మెహఫిల్‌ను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు, తదుపరి భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. శుక్రవారం అన్నదాన కార్యక్రమం ఉంటుందని కమిటీ సభ్యులు తెలిపారు, దర్గాలో పలువురు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని మొక్కులు తీర్చుకుని ముజావర్ల దీవెనలు పొందగా గంధ మహోత్సవంలో హిందూ ముస్లింలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్గాను ప్రత్యేక విద్యుద్దీపాలంకరణలతో సుందరంగా తీర్చదిద్దారు. ఈ కార్యక్రమంలో ఆరిఫ్, గఫూర్. అబ్దుల్లా. ఖాదర్. కాలేషా. జుబేర్. అలి. ఘోర, రఫీ. మిర్జావలి తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గంలో పారిశుద్ధ్యనికి పెద్దపీట వేస్తున్న ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్..

**– టిడిపి 32 వ డివిజన్ నాయకురాలు హేమావతి**

**చిత్తూరు, మేజర్ న్యూస్:** చిత్తూరు నియోజకవర్గంలో ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరచి వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పారిశుద్ధ్యనికి పెద్ద పీట వేసి ప్రజల ఆరోగ్యాన్ని శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ పరిరక్షించడం జరుగుతోందని 32వ డివిజన్ టిడిపి నాయకురాలు హేమావతి పేర్కొన్నారు. గురువారం శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ ఆదేశాల మేరకు చిత్తూర్ నగరపాలక సంస్థ కమిషనర్ ఆధ్వర్యంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లోకేష్ పర్యవేక్షణలో 32 వ డివిజన్ సచివాలయ శానిటేషన్ కార్యదర్శి మోహన్ తో కలిసి డివిజన్ పరిధిలో దోమల నియంత్రణ కోసం దోమల మందును పిచికారి చేయించారు. ప్రధానంగా మురికి నీటి కాలువలు అధికంగా ఉండే ప్రాంతానికి వెళ్లి దోమల మందును షికారి చేయించడం జరిగింది. అలాగే డివిజన్ పరిధిలోని అన్ని పురవీధులలో పిచికారి చేయించడం జరిగింది . ఈ సందర్భంగా హేమావతి మాట్లాడుతూ చిత్తూరు దశ దిశను మార్చే ఏకైక శాసనసభ్యులు తమ గురజాల జగన్మోహన్ అని ఆమె అన్నారు. నియోజకవర్గ ప్రజలకు చిన్న సమస్య ఎదురైన ఆయన దృష్టికి తీసుకెళ్లిన మరుక్షణం ఆ సమస్యను పరిష్కరించేందుకు ఆయన తీసుకున్న చర్యలు ప్రశంసనీయ మని ఇప్పటికే ప్రజల గుండెల్లో ఆయన అభివృద్ధికి చిహ్నంగా మారి చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. గతంలో ఏ ప్రజా ప్రతినిధి చేయనటువంటి అభివృద్ధిని చిత్తూరు నియోజకవర్గంలో చేపట్టి చిత్తూరు నగర రూపురేఖలను మారుస్తున్నారని అన్నారు. అదే రీతిలో 32 వ డివిజన్ పరిధిలో నా సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లిన మరుక్షణం నగరపాలక సంస్థ అధికారులతో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరించేందుకు అధికారులకు ఆదేశిస్తున్నారని అన్నారు. 32 వ డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారని వాటిని కూడా అత్యంత సమీప కాలంలో అమలుపరిచేందుకు అవకాశం ఉందని అన్నారు. అదే విధంగా డివిజన్ పరిధిలో సొంత ఇల్లు లేని వారు, ఖాళీ స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి తీయటి కబురును అందించారని వారందరికీ ఇండ్లను నిర్మించి ఇచ్చేందుకు చిత్తూరు శాసనసభ్యుల ఆధ్వర్యంలో దరఖాస్తులను స్వీకరిస్తున్నారని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా హేమావతి కోరారు.



## వందేళ్ల సిపిఐ విజయాలను గుర్తు చేసిన వక్తలు

**– ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరినాథ రెడ్డి**

**తిరుపతి మేజర్ న్యూస్ :** తిరుపతి నగరంలో సిపిఐ పార్టీ ఆవిర్భావ వేడుకలు అంబరాన్నంటాయి. శాతాబ్ది వేడుకలను పురస్కరించుకొని నగరంలో భారీ ఎత్తున అరుణ పతాకాలు, ఎర్రజెండాలు, ఫ్లెక్సీలతో ముస్తాబు చేశారు. శత వసంతాల వేడుకకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరినాథ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ముందుగా తిరుపతి అన్నమయ్య సర్కిల్ నుంచి కళాప్రదర్శనతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. పద్మావతి పార్కు వద్ద కేక్ కట్ చేసి పలువురికి పంచిపెట్టారు. అక్కడ నుంచి జిల్లా సిపిఐ కార్యాలయం వరకు సాగిన ర్యాలీలో కళాకారుల నృత్యాలు, డప్పు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కమ్మునిస్టు నేతల నినాదాలు హోరెత్తాయి. అనంతరం కార్యాలయంలో కమ్యునిస్టు నేతలు పతాకావిష్కరణ చేసి అక్కడే ఉన్న అమరవీరుల స్థూపానికి ఘన నివాళులర్పించారు. ఆ తరువాత గంధమనేని శివయ్య భవనంలో భారీ సభ నిర్వహించారు. ముందుగా ప్రజానాట్య మండలి కళాకారులు ఎర్రజెండా పాటలను ఆలపిస్తూ వందేళ్ల భారత కమ్యూనిస్టు పార్టీ విజయాలను స్మరించుకున్నారు. తిరుపతి నగర కార్యదర్శి జె. విశ్వనాథ్ అధ్యక్షత న సభ జరిగింది. సభలో ప్రజానాట్య మండలి సభ్యులు ఆలపించిన 'రెపరెపలాడే ఎర్రని జెండా.. ఎదురించి పోరాడే జెండా' పాట కార్యకర్తలు, శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ దేశమంతా భారత కమ్మూనిస్టు పార్టీ శత వార్షికోత్సవాన్ని నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. గత నాయకుల వీరోచిత త్యాగాలను, వారి పోరాటాలను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లేందుకు ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి. మురళి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. శివారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, కె.రాధాకృష్ణ, బి.నదియా, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎన్. చంద్రశేఖర్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి చలపతి, కత్తి రవి, వివిధ ప్రజా సంఘ నాయకులు, ఎన్.డి రవి, ఉదయ్, యం డి ప్రసాద్, ప్రవీణ్, మహేంద్ర, పద్మనాభరెడ్డి, ఎం.రామకృష్ణ, ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్య మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుర్రప్ప, జిల్లా కార్యదర్శి నాగరాజు, నారాయణ, హరి నాగభూషణం, మురళి, కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు, సానుభూతిపరులు శ్రేయోభిలాషులు , మహిళలు, కార్మికులు ,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## టీటీడీ పరిపాలన భవనం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** అన్య మతస్తులు.. అన్యమతస్తులు.. అన్య మతస్తులు.. అని మాట్లాడుతున్నారు కొంత మంది ప్రముఖ వ్యక్తులు. ఇది ఆలోచన లేని ప్రకటనలు. అమెరికాలో లక్షల మంది హిందువులు ఉద్యోగాలు చేస్తున్నారు క్రైస్తవ దేశంలో ఇక్కడ అన్య మతం...అన్యమతమంటే, అక్కడ అమెరికాలో ట్రంప్ వొచ్చున్నాడు. తరుముకుంటాడు జాగ్రత్త. అన్యమతం గురించి నోరు తెరిచారో ఎవరో ఒకరు ట్రంప్ కి జాబు రాస్తారు. లక్షల మంది హిందువులను ట్రంప్ తరుముకుంటాడు. ఇప్పటికే కెనడాలో జరుగుతావుంది. అమెరికా, కెనడాలో లక్షల మంది హిందువుల ఉద్యోగాలు పోతాయ్. చాలా జాగ్రత్తగా ఉండాలని తెలియజేస్తున్నాను. టీటీడీలో పనిచేసే ప్రధానార్చకులు, అర్చకులు, శాశ్వత ఉద్యోగస్తులు, జర్నలిస్టులకు అలిపిరి నుంచి పేరూరు వరకు ఉన్న టీటీడీ భూముల్లో ఒక్కొక్కరికి 5 సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలి. ఎమ్మెల్యేలు, యంపీలకు వారానికి నాలుగు రోజులు సిఫార్సు లేఖలు ఆమోదిస్తున్నారు. అలాగే టిటిడిలో పని చేసే అర్చకులు, శాశ్వత ఉద్యోగస్తులు, జర్నలిస్టులకు సంవత్సరానికి 4 సిఫార్సు లేఖలు ఆమోదించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఉద్యోగస్తులు, జర్నలిస్టుల సిఫార్సు లేఖలు ఆమోదించి, దర్శనం కల్పించాము. టిడిపి ప్రభుత్వం వచ్చాక ఎందుకు ఆపేశారు? జనవరి ఫస్ట్, మరియు వైకుంఠ ఏకాదశి రోజున తిరుపతి స్థానికులకు 5000 మందికి ప్రత్యేక ప్రవేశ దర్శనం ఇవ్వాలి. సిమ్స్ లో నిరుపేదలకు ఉచితంగా వైద్యం అందించాలి. సిమ్స్ కు అంతర్జాతీయ హోదా కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించింది. కొత్తగా టీటీడీ బోర్డులో జాతీయ హోదా కల్పించాలని తీర్మానించడం విడ్డూరం. టీటీడీలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు రూల్ ఆఫ్ రిజర్వేషన్లు అమలు చేయాలి. ప్రమోషన్లు కల్పించాలి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యార్లపల్లి గోపి గౌడ్, రవి, తేజోవతి, ముని శోభ, రావణ్, వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.



# వైకుంఠ ఏకాదశి ఉత్సవాలకు పోలీసు శాఖ విస్తృత భద్రతా ఏర్పాట్లు

## - జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఐపీఎస్ ప్రత్యేక దృష్టి



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్ :** తిరుమల శ్రీవారి ఆలయంలో జనవరి నెలలో జరిగే వైకుంఠ ఏకాదశి, ద్వాదశి పర్వదినాలను పురస్కరించుకుని జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పోలీస్ శాఖ భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ముందస్తు భద్రతా పరమైన అంశాలను పరిశీలించి విస్తృత ఏర్పాట్లు చేస్తుంది. ఇందులో భాగంగా గురువారం ఉదయం తిరుమలలో జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఐపిఎస్ విస్తృతంగా పర్యటించి క్యూలైన్ ఏర్పాట్లు, పార్కింగ్ మొదలగు అంశాలపై అధికారులతో కలిసి సమీక్షించారు. ట్రాఫిక్ మేనేజ్‌మెంట్: భారీ రద్దీని నిర్వహించడానికి జిల్లా అధికారులు సమన్వయంతో ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు, ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా ఉండేందుకు తగిన భద్రత కట్టుదిట్టం చేయాలనీ అధికారులకు దిశానిర్దేశం చేశారు. క్రవ్డ్ మేనేజ్‌మెంట: రద్దీని నివారించడానికి, భక్తులు వారి దర్శన టోకెన్‌లు లేదా టిక్కెట్‌లపై సూచించిన సమయాల ఆధారంగా అస్థిరమైన రీతిలో ఆలయ క్యూ లైన్ లకు అనుమతించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అత్యవసర సేవలు: ఏవైనా అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి వైద్య సదుపాయాలు మరియు అగ్నిమాపక సేవలతో సహా అత్యవసర సేవలు సిద్ధంగా ఉండేటట్లు చుసుకోవాలన్నారు. భక్తులు భద్రతా సిబ్బందికి సహకరించాలని మరియు అందరికీ సురక్షితమైన, ఆనందకరమైన అనుభూతిని అందించడానికి టిటిడి యాజమాన్యం అన్ని విధాలా ఏర్పాట్లు చేసిందని పోలీస్, టిటిడి దేవస్థానం వారి సూచనలను పాటించవలసిందిగా భక్తులను కోరుతున్నానని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రామకృష్ణ తిరుమల, డి.ఎస్.పి విజయ శేఖర్, సి.ఐ లు విజయ్ కుమార్, శ్రీరాముడు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన నిలిచి ప్రజా సమస్యలపై పోరాడుదాం: మాజీ మంత్రి రోజా

**నగరి మేజర్‌న్యూస్ :** పేదలకు అండ – వైసిపి జెండా! జగనన్న సంక్షేమ పాలన, రాజన్న రాజ్యం మళ్ళీ తీసుకు రావడమే మన లక్ష్యం మాజీ మంత్రి కె.రోజా నిస్వార్థంగా పార్టీకోసం పనిచేస్తున్న నిజమైన నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపునిస్తాం! గౌరవిస్తాం! భవిష్యత్తులో వారికి సముచిత స్థానం కల్పిస్తాం

సమస్య ఏదైనా సమిష్టిగా ఎదుర్కొంటాం! వైసిపి క్యాడర్ కు అండగా ఉంటాం నగరి నియోజకవర్గ స్థాయి "వైసిపి సమీక్ష సమావేశం" లో ముఖ్యనేతల వెల్లడి మాజీ మంత్రి ఆర్.కె.రోజా ఆద్వర్యంలో నగరి పట్టణంలోని ఏజేఎస్ కల్యాణ మండపంలో జరిగిన "వైసిపి నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం" నాయకులు, కార్యకర్తల నడుమ భారీస్థాయిలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అథిథులుగా తిరుపతి, చిత్తూరు జిల్లాల ఉమ్మడి అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దిల గురుమూర్తి, చిత్తూరు మాజీ పార్లమెంట్ సభ్యులు ఎన్.రెడ్డెప్ప ముఖ్య అథిదులుగా హాజరైనారు. నియోజకవర్గంలోని వైసిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై, నియోజకవర్గంలో పార్టి పరిస్థితి, కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలపై నాయకులకు వివరించారు. గతంలో అడ్డదారిలో పదవులు పొంది, ఐదేళ్ళు అనుభవించి, చివర్లో పార్టీకి వెన్నుపోటు పొడిచిన ద్రోహుల వల్ల పార్టీ క్యాడర్ నిరుత్సాహానికి గురైందని, ఇకపై పార్టీకి పనిచేయకుండా అడ్డదారిలో వచ్చేవారిని ఏ నాయకుడు సహకరించినా ఊరుకోమని హెచ్చరించారు. నిజమైన నాయకులు, కార్యకర్తలకే పదవులివ్వాలని కోరారు. రోజమ్మ మాటే నగరి వైసిపి మాటగా ఉండాలని, కష్టకాలంలో సైతం పార్టీకి, కార్యకర్తలకు అండగా ఉంటూ ధైర్యాన్నిస్తున్న రోజమ్మ బాటలోనే తామంతా సమిష్టిగా నడుస్తూ పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తామని అన్నారు. దీనిపై భూమన కరుణాకర్ రెడ్డి, గురుమూర్తి, రెడ్డెప్పలు స్పందిస్తూ... పార్టీ తరపున ధైర్యంగా పోరాడే యోధురాలు రోజమ్మ వైసిపికి ఒక పెద్ద ఆస్తి అని, ఆమె మాటకు, ఆమె క్యాడర్‌కు ఎప్పుడూ పార్టీలో గొప్ప గౌరవముంటుందని అన్నారు. పెద్దల ముందు నటించి అడ్డదారుల్లో పదవులు పొందే పరిస్థితులు ఇకపై ఉండవని, ఇప్పుడు పార్టీ తరపున నిలబడి పోరాడుతున్న మీకంతా మంచి భవిష్యత్తు ఉంటుందని, తగిన గుర్తింపు, పదవులు లభిస్తాయని అన్నారు. ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యలపై పోరాడాలని, క్యాడర్ లో ఎవరికి అన్యాయం జరిగిన సమిష్టిగా ఎదుర్కోవాలని వారు పిలుపునిచ్చారు. రోజమ్మతో బాటు, ముఖ్య అథిదులుగా వచ్చిన నేతలు సైతం కార్యకర్తలకు అండగా నిలుస్తామని పేర్కొంటూ ప్రసంగించడంతో నగరి వైసిపి క్యాడర్లో నూతన ఉత్సాహం నెలకొంది.







# ఆదర్శంగా మేమే ముందుంటాం

## - హెల్మెట్ ధరించి ర్యాలీ నిర్వహించిన పోలీసులు..

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్ :** తిరుపతి జిల్లా ఎస్పి ఎల్ సుబ్బారాయుడు ఐపిఎస్. ప్రజల్లో హెల్మెట్ వాడకం పై విస్త్రుతంగా చైతన్యం తీసుకురావాలనే ఆదేశాలపై గురువారం సాయత్రం విన్నుతంగా సిఐ ఆధ్వర్యంలో స్టేషన్ సిబ్బంది అందరు హెల్మెట్ ధరించి ర్యాలీగా బయలుదేరి నగరంలో తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత నియమాల లో భాగంగా వాహనదారులు హెల్మెట్ ధరించడం గురించీ ఇచ్చినా అదేశాలతో తిరుపతి రూరల్ మండలంలో ప్రజలకు రోడ్డు సురక్షిత ప్రయాణం కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. హెల్మెట్ వినియోగం పట్ల ప్రజలందరినీ చైతన్యవంతం చేయడమే మా ముఖ్య ఉద్దేశ్యంగా ఈ ర్యాలీ జరిగింది. ముందుగా పోలీస్ సిబ్బందితో సాయంత్రం హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యతను వివరించి ఎస్పీ ఆదేశానుసారం పోలిస్ సిబ్బంది అందరు వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని. ప్రతిజ్ఞ చేసుకున్నారు. ఈ కార్యక్రమం అవిలాల సర్కిల్ వద్ద మానవహారం నిర్వహించి,పట్టణ ప్రధాన వీధుల్లో హెల్మెట్ అవగాహన ర్యాలీ కొనసాగింది. అనంతరం ప్రజలకు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు, ప్రమాదాల నివారణపై రోడ్డు నిబంధనలు పాటించడం, హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాలను ఎలా రక్షించుకోవచ్చునో వివరించారు. పోలీస్ శాఖ తరఫున ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తూ, అందరూ హెల్మెట్ ధరించి రోడ్డు భద్రతకు సహకరించాలని కోరారు.

# న్యూ డెమోక్రసీ పార్టీలో విలీనం కమ్యూనిస్టు పార్టీ ల చరిత్రలో నూతన అధ్యాయానికి శ్రీకారం

## సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తిరుపతి జిల్లా కార్యదర్శి రాయపనేని హరికృష్ణ

**తిరుపతి, రెవెన్యూ, మేజర్‌న్యూస్:** రెండు సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీల విలీనం దేశ కమ్యూనిస్టు చరిత్రలో ఒక మైలురాయి అవుతుందని తిరుపతి జిల్లా కార్యదర్శి రాయప్నేని హరికృష్ణ చెప్పారు. ఈనెల 28వ తేదీ హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వేదికగా రెండు సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీల విలీనానికి సంబంధించిన గోడ పత్రికలను తిరుపతి నారాయణపురం లోని ఐఎఫ్టియు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాయపనేని హరికృష్ణ మాట్లాడుతూ భారతదేశంలో సమ సమాజం, దోపిడీ లేని సమాజ నిర్మాణం కోసం కమ్యూనిస్టులు నిస్వార్థంగా పనిచేస్తున్నారని చెప్పారు. పేద ప్రజల కోసం ప్రాణ త్యాగాలకు సైతం సిద్దపడే కమ్యూనిస్టులు యావత్ ప్రపంచం సుభిక్షంగా, సురక్షితంగా, దోపిడీ రహితంగా ఉండాలని ఆకాంక్షిస్తారన్నారు. ఈ నేపథ్యంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీల విలీనం ఒక గొప్ప ముందడుగు అని అన్నారు. మేధావులు, పేదలు, బడుగు బలహీన వర్గాల సైతం దీనిని స్వాగతిస్తున్నారని తెలిపారు. ప్రజలు ఈనెల 28న హైదరాబాదులో జరిగే రెండు పార్టీల విలీన సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తిరుపతి నగర కార్యదర్శి పి వెంకరత్నం ,విజయ్ కుమార్,లోకేష్ ముని కుమార్, , మహేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

